

పోరులను కాల్చిచంపడమే యుద్ధమా? : జూలకంటి

నక్సలైట్లు కూడా దేశ పౌరులే : ఎమ్మెల్సీ నెల్లికంటి

కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ : చిరుమర్తి

తీవ్రవాదాన్ని పెంచి పోషించిన కాంగ్రెస్ : గంగిడి

● హాట్ హాట్ పొలిటికల్ కామెంట్స్ 7లో..



చివరి భూములకు సాగు నీటి అవస్థలు

- సకాలంలో ప్రారంభంకాని కాల్వల మరమ్మతు పనులు
- డిజైన్ డిచార్జ్ కంటే తక్కువ నీటి విడుదలతో నెరవేరని లక్ష్యం
- రూ.60.60కోట్లతో లైనింగ్ మరమ్మతుకు ప్రతిపాదనలు

6



నత్తనడకన మూసీ కాల్వల ఆధునికీకరణ

- మూసుకుపోతున్న మూసీ కాల్వలు
- 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.65కోట్లకు టెండర్
- కుడి కాల్వ పనులు 80శాతం పూర్తి
- ఎడమ కాల్వ పనులు 70శాతం పూర్తి
- అసంపూర్తిగానే తూముల పనులు

నిడమనూరు చెరువు నుంచి

హాలియాకు తాగునీరు



నిడమనూరు మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు

- ప్రణాళికలు రూపొందిస్తున్న అధికారులు
- ప్రత్యేక తూము ఏర్పాటుకు చర్యలు
- సాగర్ నీటితో నేరుగా చెరువు నింపేందుకు ఏర్పాట్లు
- గతంలోనూ నల్లగొండకు నీరు
- ఇక నుంచి చెరువు నిత్యం నిండుకుండ

నిడమనూరు, మే 22 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు నుంచి హాలియా మునిసిపాలిటీ ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందుకోసం నిడమనూరు చెరువును మళ్లీ రిజర్వాయర్‌గా మార్చేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. పక్కనే ఉన్న నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటితో ఈ చెరువును నింపనున్నారు.

నిడమనూరు మండల కేంద్రంతో పాటు హాలియా పట్టణానికి నల్లచౌట చెరువు నుంచి తాగునీటిని అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాగర్ నీటితో చెరువును నింపేందుకు ప్రత్యేక తూము(ఓటీ) ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలోనూ నిడమనూరు చెరువు రిజర్వాయర్‌గా ఉండేది. సాగర్ నీటితో చెరువును నింపి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుతో నల్లగొండ పట్టణానికి వేసవిలో ముప్పారం తాగునీటి పథకం

మిగతా 8వ పేజీలో...



అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో

స్లాట్ బుకింగ్

రాష్ట్ర ప్రభుత్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ లో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విజయవంతమైంది. దీం తో జూన్ 2 నుంచి మరో 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన స్లాట్ బుకింగ్ విధానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రభుత్వ ఆదేశా లు రాగానే చండూరు, దేవరకొండ, హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ,మోత్కూరు, నకిరేకల్, నల్లగొండ, నిడమనూరు, రామన్నపేట, సూర్యాపేట, యాదగిరిగుట్ట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానంలో అమలులోకి రానుంది. అందుకు సంబంధించిన సాంకేతిక మార్పుల్లో యంత్రాంగం నిమగ్నమైంది. ఈ విధానంలో కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేష న్ల ప్రక్రియ పూర్తవుతుంది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

- జూన్ 2 నుంచి ప్రారంభమయ్యే అవకాశం
- సాంకేతికంగా మార్పులు, చేర్పులు ప్రారంభం
- ఇప్పటికే మూడు సబ్‌రిజిస్ట్రేషన్ విజయవంతం
- 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి

ఆస్తుల క్రయ, విక్రయదారులకు పారదర్శకంగా, అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన స్లాట్ బుకింగ్‌తో పా టు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకువచ్చింది. ప్రస్తుతం స్లాట్ బుకింగ్ లేని కార్యాలయాల్లో ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు కనీసం గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతోంది. అదే స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వచ్చిన భువనగిరి, చౌటుప్పల్, బీబీనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతోంది. ఈ ఏడాది మార్చి నెలలో హైదరాబాద్‌లో స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖపై సమీక్ష సందర్భంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

- మిగతా 7వ పేజీలో...

స్లాట్ బుకింగ్ ప్రయోజనాలు ఇలా..

పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఈ) సిస్టమ్‌లోని రిజిస్ట్రేషన్లశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచిన స్లాట్ బుకింగ్ మాడ్యుల్ ద్వారా, అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుకింగ్‌తో సమయం ఆదా అవుతుంది. అనధికారిక కార్యకలాపాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు తగ్గుతాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరాలు తగ్గుతాయి.

డిజిటల్ క్యూఆర్ కోడ్ అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ అవసరాల కోసం గంటల తరబడి ఎదురుచూసే విధానానికి స్వస్తి పలికింది. ఇప్పటికే పైలట్‌గా ప్రాజెక్టుగా అమలైన బీబీనగర్, చౌటుప్పల్, భువనగిరి కార్యాలయాల్లో ఈ విధానం విజయవంతం కావడంతో దీన్ని పూర్తిస్థాయిలో మిగతా 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుచేయనున్నారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి కార్యాలయానికి వెళ్తే రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా కొత్తగా డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చారు. నూతన విధానం అమలులోకి రావడంతో కార్యాలయాల్లో పనులు వేగవంతంగా జరుగుతుండటంతో ఆస్తుల క్రయ, విక్రయదారులకు సమయం ఆదా అవుతుంది.



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డీఈవో భిక్షపతి

గుణాత్మక విద్య అందించాలి

డీఈవో భిక్షపతి

మిర్యాలగూడ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఆధునిక బోధన పద్ధతులను అవలంబించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ప్రతీ ఉపాధ్యాయుడు ఐదు రోజుల శిక్షణ తీసుకోవాలని సూచించారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పట్టణంలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలను సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్‌తో విద్యాబోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు బాలాజీనాయక్, బాలునాయక్, వరలక్ష్మి, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: ఉపాధ్యాయలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని తమ బోధన, అభ్యాసన కార్యక్రమాలను మెరుగుపరుచుకోవాలని ఏఎస్‌పీడీ (ఎస్ఎస్ఏ) రాధారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి కోరారు. చిట్యాల పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం వారు వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంతో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలను పాఠశాలలో అమలుచేస్తూ విద్యార్థుల ప్రతిభ మెరుగుపరచాలని కోరారు. అనంతరం డీఈవో భవిత కేంద్రాన్ని సందర్శించి చేయాల్సిన మరమ్మతుల గురించి ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో పొనుగోతు సైదానాయక్, రీసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్‌రెడ్డి, అంజయ్య, రెహనాకౌసర్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తునికినూతలతండాలో

నీటి సమస్య పరిష్కారానికి కృషి

● తండాను సందర్శించిన మిషన్ భగీరథ అధికారులు

7

పచ్చిరొట్ట ధరల పెంపుతో

రైతులపై మరింత భారం

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, వేదికపై మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి తదితరులు

నల్లగొండటౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో వానాకాలం వ్యవసాయ సాగు సంసిద్ధతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించే వరి, పత్తి పంటలలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు, అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల గురించి వారికి వివరించాలని సూచించారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాలని అన్నారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మారెడ్డి సేంద్రియ వ్యవసాయం, చండూరు మండలం జక్కులవారిగూడెంకు చెందిన జక్కుల వెంకటేష్ ప్రకృతి సాగులో వారు అవలంబిస్తున్న విధానాల గురించి వివరించారు. నిడమనూరు మండలం గుంటుపల్లికి చెందిన రైతు నవీన్‌రెడ్డి మార్కెటింగ్ గురించి, కేవీకే కోఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కోట్టం సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, మందడి గోపాల్‌రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొడ్డుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. అనంతరం కూరగాయల సాగు, ఫామాయిల్‌పై ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్‌లెట్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యానశాఖ అధికారి అనంతరెడ్డి, పాల్గొన్నారు.

గ్రామ పాలనాధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న గ్రామ పాలనాధికారుల స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మొత్తం 276 మంది ఈ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్అమిత్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 9గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని, 10గంటల తర్వాత అనుమతి ఉండదన్నారు. పరీక్ష 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో హాల్ టికెట్‌పై అంటించి, మరో ఫొటో నామినల్‌రోల్ కోసం తీసుకురావాలన్నారు.

ప్రైవేట్‌కు రిఫర్ చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

బాలింత మృతి ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం

7

విద్యుత్ అధికారుల ఫోన్‌నెంబర్లు మార్పు

నల్లగొండ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు, ఉద్యోగులకు కొత్త నెంబర్లను కేటాయించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సమాచారాన్ని మారిన నెంబర్లకు తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు.

అధికారుల కొత్త నెంబర్లు ఇలా ..

హోదా	ఫోన్ నెంబర్
ఎస్ఈ	8712469129
డీఈటీ	8712469131
డీఈ నల్లగొండ	8712469169
డీఈ మిర్యాలగూడ	8712469394
డీఈ దేవరకొండ	8712469453
ఏడీఈ మునుగోడు	8712469170
ఏడీఈ నల్లగొండ	8712469171
ఏడీఈ నల్లగొండరూరల్	8712469172
ఏడీఈ నకిరేకల్	8712469173
ఏడీఈ మిర్యాలగూడ	8712469396
మిర్యాలగూడరూరల్	8712469397
ఏడీఈ హాలియా	8712469398
ఏడీఈ దేవరకొండ	8712469454
ఏడీఈ నాంపల్లి	8712469461
ఏఈ నల్లగొండటౌన్-2	8712469176
ఏఈ నల్లగొండటౌన్-1	8712469177
ఏఈ మునుగోడు	8712469178
ఏఈ తిప్పర్తి	8712469179
ఏఈ నల్లగొండరూరల్	8712469180
ఏఈ కనగల్	8712469181
ఏఈ చండూరు	8712469182
ఏఈ నార్కట్‌పల్లి	8712469183
ఏఈ నల్లగొండటౌన్-3	8712469185
ఏఈ గట్టుప్పల్	8712469186
ఏఈ నకిరేకల్	8712469188
ఏఈ కట్టంగూరు	8712469189
ఏఈ శాలిగౌరారం	8712469190
ఏఈ కేతేపల్లి	8712469192
ఏఈ చిట్యాల	8712469193
ఏఈ దామచర్ల	8712469399
ఏఈ త్రిపురారం	8712469400
ఏఈ మిర్యాలగూడరూరల్	8712469401
ఏఈ పెద్దవూర	8712469402
ఏఈ మిర్యాలగూడ టౌన్-1	8712469403
ఏఈ మిర్యాలగూడ టౌన్ -2	8712469404
ఏఈ నిడమనూర్	8712469405
ఏఈ వేములపల్లి	8712469406
ఏఈ హాలియా	8712469407
ఏఈ నాగార్జునసాగర్	8712469408
ఏఈ చందంపేట	8712469455
ఏఈ డిండి	8712469457
ఏఈ దేవరకొండ	8712469458
ఏఈ పీఏపల్లి	8712469459
ఏఈ నాంపల్లి	8712469462
ఏఈ మర్రిగూడ	8712469463
ఏఈ గుర్రంపోడు	8712469464
ఏఈ చింతపల్లి	8712469465
ఏఈ కొండమల్లేపల్లి	8712469496
ఏఈ నేరడుగొమ్ము	8712469515

వానాకాలం సీజన్ సమీపిస్తోంది. నైరుతి రుతుపవనాలు ఈసారి వారం ముందుగానే వస్తాయన్న సమాచారంతో నాగార్జునసాగర్ ఆయకట్టు రైతాంగం సాగుకు సన్నద్ధమైంది. అధికశాతం మంది రైతులు మెట్ట దుక్కులు దున్నారు. మరో పక్షం రోజుల్లో ఆశాజనకంగా వర్షాలు కురిస్తే జూన్ చివరినాటికి నారుమడులు విత్తుకునేందుకు సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా ప్రధాన ఎడమకాల్వ కట్టల లైనింగ్ దెబ్బతిని పూర్తిస్థాయిలో నీటి విడుదల లేక మేజర్ల కింది చివరి భూములకు నీరందక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

సాగు నీటి అవస్థలు



ఎడమకాల్వపై 50 కిలోమీటర్ కురియతండా వద్ద రెండు వైపులా ధ్వంసమైన లైనింగ్

ఆంధ్రజ్యోతి పరిశీలన

- సకాలంలో ప్రారంభించని కాల్వ మరమ్మతు పనులు
- డిజైన్ డిచార్జ్ కంటే తక్కువ నీటి విడుదలతో నెరవేరని లక్ష్యం
- రూ.60.60 కోట్ల లైనింగ్ మరమ్మతు పనులకు ప్రతిపాదనలు

ప్రపంచబ్యాంకు నిధులతో గతంలో చేపట్టిన కాల్వ ఆధునికీకరణ పనులు పూర్తి స్థాయిలో చేయకపోవడం, ప్రస్తుతం చేపట్టాల్సిన మెయిన్ కెనాల్ మట్టి కట్టల లైనింగ్ పనులు ప్రతిపాదనల దశలోనే ఉండటంతో చివరి భూములకు సాగునీరు అందేనా అని రైతులు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మే మొదటి వారంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై జరిగిన సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్ మెయిన్ కెనాల్ లైనింగ్ దెబ్బతిని కట్టలు బలహీనపడ్డాయిని, మరమ్మతుల పనులు చేపట్టాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరడంతో అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఎన్నెస్పీ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ఎన్నెస్పీ అధికారులు రూ.60.60 కోట్ల మెయిన్ కెనాల్ లైనింగ్ పనులకు, మేజర్ల షట్టర్లు, కల్వర్టుల పనులకు రూ.25 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.

అసంపూర్తిగా ఆధునికీకరణ పనులు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి చేసి కుడి, ఎడమ కాల్వల ద్వారా నీటి విడుదల జరిగి సుమారు 45 ఏళ్లకు కాల్వల మట్టి కట్టలు శిథిలావస్థకు చేరి జాలు, ఊటల ద్వారా నీరు వృథాగా పోతున్నాయి. తరుచుగా కట్టలు కోతకు గురవుతుండటంతో నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీరు అందకుండాపోతోంది. దీంతో కాల్వల వ్యవస్థను పటిష్ఠం చేయడం, వృథా నీటిని అరికట్టడం, ఎత్తిపోతల ద్వారా దుర్భిక్ష ప్రాంతాలను, వర్షాభావ ప్రాంతాలను సుభిక్షం చేసే లక్ష్యంతో 2010లో ప్రపంచబ్యాంకుతో కుదిరిన ఒప్పందం మేరకు 48 శాతం రాష్ట్ర వాటాతో రూ.4444.41 కోట్లతో కాల్వ ఆధునికీకరణ పనులు చేపట్టారు. కుడి, ఎడమ కాల్వలకు లైనింగ్, డిస్ట్రిబ్యూటరీ కమిటీల ద్వారా మేజర్ కాల్వలు, వాటర్ యూజర్ అసోసియేషన్ (నీటి సంఘం)ల ద్వారా మైనర్ కాల్వల ఆధునికీకరణ పనులకు తోడు డ్యామ్ మరమ్మతులు, ఎత్తిపోతల పథకాలకు మెకానికల్, ఎలక్ట్రికల్ మరమ్మతులు తదితర పనులు చేపట్టారు. కాల్వనీటి విడుదల నిలివేసిన సమయంలో పనులు చేపడుతూ 2016లోపు పూర్తిచేయాలనే గడువు విధించినా పనులు పూర్తయ్యే వరకు మరో రెండేళ్ల సమయం పట్టింది.

నాలుగు సబ్‌డివిజన్‌లు, 65 మేజర్లు

సాగర్ ఎడమకాల్వ హెడ్‌రెగ్యులేటర్ నుంచి సొరంగ మార్గం 1.89 కిలోమీటర్లు పోను 73.800 వరకు సబ్‌డివిజన్ 1.74 కిలోమీటర్ నుంచి 133 వరకు సబ్‌డివిజన్-2, 134 నుంచి 180 కిలోమీటర్ వరకు సబ్‌డివిజన్ 3, 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ 0-102 వరకు 4 సబ్‌డివిజన్‌లుగా ఏర్పాటుచేశారు. మొత్తం సబ్‌డివిజన్లలో 64 మేజర్లతో పాటు 160కి పైగా మైనర్ కాల్వలు ఉన్నాయి. సబ్‌డివిజన్-1లోని 30 మేజర్లలో 2వేల ఎకరాలకు పైగా సాగునీరందించే రాజవరం, సూరేపల్లి, నారెళ్లగూడెం, ముదిమాణిక్యం, వజీరాబాద్, కిష్టాపూర్, ములకలకాల్వతో కలిపి ఆరు మేజర్లు ఉన్నాయి. కాగా ప్రధాన ఎడమకాల్వ పరిధిలో రాష్ట్రంలోని ఆరు నియోజకవర్గాల్లో సాగర్ ఆయకట్టు విస్తరించింది. ఎడమకాల్వ ద్వారా(ఎత్తిపోతల పథకాలతో కలిసి) నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 71.528, మిర్యాలగూడ 82.014, సూర్యాపేట 8,592, హుజూర్‌నగర్ 1,37,623, కోదాడ 60,944, పాలేరు నియోజకవర్గాల్లోని 7,623 ఎకరాలకు సాగునీరు అందుతోంది.

కాల్వకట్టల సామర్థ్యం పెంపు విషయంలో అశ్రద్ధ

సహజ సిద్ధంగా ఏర్పడిన వాగులపై యూటీలను ఏర్పాటుచేసి కాల్వనీరు పై నుంచి ప్రవహించేటట్లు నిర్మించారు. చిన్నచిన్న వాగులపై యూటీలు, మూసీ లాంటి పెద్ద నదులపై అక్విడేక్‌లు ఏర్పాటు చేసి నదులకు వరదలు వచ్చినప్పటికీ కాల్వలు దెబ్బతినకుండా కాకుండా నిర్మించారు. ఎడమకాల్వపై సుమారు 1,162 యూటీలు నిర్మించారు. వీటిలో కొన్ని యూటీలను ఆధునికీకరణ చేయకపోవడంతో లీకేజీలు ఏర్పడ్డాయి. మొదటిజోన్ పరిధిలో మేజర్లకు రాష్ట్రప్రభుత్వ నిధులతో లైనింగ్ పనులు పూర్తిచేసినా ప్రపంచబ్యాంకు నిధులు ప్రాజెక్టు మరమ్మతుల పేరుతో ఇతర నిర్మాణాలకు ఎక్కువగా ఖర్చు చేసి కాల్వకట్టల సామర్థ్య పెంపునకు తక్కువ నిధుల కేటాయింపుతో ప్రధాన కాల్వ పూర్తిస్థాయి ఆధునికీకరణకు నోచుకోలేదు. లైనింగ్ చేయకుండా వదిలివేయడంతో తిరిగి కాల్వ కట్టలు కోతకు గురవుతూ వచ్చాయి. 50 కిలోమీటర్ల వద్ద కురియాతండా సమీపంలో ఎడమకాల్వ కాల్వకట్ట రెండు వైపులా లైనింగ్ ధ్వంసమైంది. 51వ మైలు రాయివద్ద గత ఏడాది లైనింగ్ పనులు పూర్తిచేసిన సమయంలోనే కాలువకు నీరు విడుదల చేయడంతో తిరిగి అక్కడి లైనింగ్ ఊడి కాలువలో పడిపోయింది. కాంట్రాక్టర్ తిరిగి లైనింగ్ మరమ్మతు పూర్తి చేసినా కాల్వలో పడిపోయిన మట్టిని వెలికి తీయకపోవడంతో కాలువ మధ్యలో దిబ్బగా తయారైంది. అనేక చోట్ల కాల్వలో పేరుకపోయిన సిల్ట్‌ను సైతం తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వేములపల్లి యూటీ సమీపంలో 54.100 కిలోమీటర్ వద్ద లైనింగ్ దెబ్బతిని కాల్వకట్ట కుంగిపోయింది. అనేక చోట్ల లైనింగ్ పూర్తిస్థాయిలో దెబ్బతిన్నప్పటికీ ఇరిగేషన్ శాఖ ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుందన్న ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు.



100వ మైలురాయి వద్ద యూటీ సమీపంలో దెబ్బతిన్న లైనింగ్

రూ.60.60 కోట్ల లైనింగ్ పనులకు ప్రతిపాదనలు ..

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 4వ కిలోమీటర్ నుంచి 73.800 కిలోమీటర్ వరకు మెయిన్ కెనాల్ మట్టికట్టల లైనింగ్ మరమ్మతుల పనులకు రూ.60.60 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. మేజర్లు, మైనర్లకు సంబంధించి 23 షట్టర్ల మెకానికల్ మరమ్మతుల పనులు, 5 కల్వర్టులు, ఫీడర్‌చానల్స్ ఏర్పాటుకు రూ.25 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. గతేడాది లైనింగ్ పనులకు రూ.15.78 కోట్లు మంజూరుకాగా మరమ్మతు పనులను దక్కించుకున్న ఎస్ఎల్ఎన్ఎస్ ఏజెన్సీ సకాలంలో పూర్తి చేయకపోవడం, తాగునీటి అవసరాల దృష్ట్యా కాల్వ నీరు విడుదల చేయాల్సి రావడంతో కట్ట కోతకు గురికావడంతో అదనంగా రూ.6.30 కోట్ల నిధులు వెచ్చించి మొత్తం రూ.22.08 కోట్లతో పనులు పూర్తిచేశారు. కాగా ఈ సీజన్‌లో చేపట్టాల్సిన మరమ్మతుల పనులను అధికారులు గుర్తించినా ఇప్పటివరకు ప్రతిపాదనల దశలోనే ఉండటం గమనార్హం. నైరుతీ రుతుపవనాలు త్వరగా రాష్ట్రాన్ని తాకే అవకాశం ఉన్నందున సమయానుకూలంగా వర్షాలు కురిస్తే వచ్చే వానాకాలం సీజన్‌కు జూలై చివరి మాసంలో లేదంటే ఆగస్టు మొదటివారంలో ఎడమకాల్వకు సాగునీరు విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ లోగా పనులు ప్రారంభించి పూర్తి చేయడం సాధ్యం కాదని నిపుణులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు పనులు చేపట్టకపోతే ఈసారి పంటసాగులో చివరిభూముల రైతులకు ఇక్కట్లు తప్పేలాలేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

బలహీన మట్టికట్టలతో..

ఎడమకాల్వ కట్టలు ఏటేటా బలహీన పడుతుండటంతో కాలువ సామర్థ్యం కంటే తక్కువ నీరు విడుదల చేయడంతో ఆయకట్టు చివరి భూములకు నీరు అందడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు ఎడమకాల్వ డిజైన్ ప్రకారం పూర్తిస్థాయిలో 11 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయాల్సి ఉంది. ఎడమకాల్వ ఆయకట్టు స్థిరీకరణ 10,37,796 ఎకరాలు కాగా నల్లగొండ, ఖమ్మం జిల్లాలో 6,62,580 ఎకరాల ఆయకట్టు ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 15 మండలాల్లోని వ్యవసాయ భూములకు సాగునీరు అందుతోంది. మిర్యాలగూడ సబ్‌డివిజన్ పరిధిలో 1,45,000 ఎకరాలు సాగవుతోంది. ఏటా కాల్వకట్టల మరమ్మతుల కారణంగా ఏరోజు పూర్తిస్థాయి నీటి విడుదల జరగలేదు. 8 నుంచి 9 వేల క్యూసెక్కుల వరకు మాత్రమే అధికారులు నీటిని విడుదల చేస్తూ వస్తున్నారు. మేజర్లకు నీటి పారుదల ప్రాంతాన్ని బట్టి 85 నుంచి 90 క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేయాల్సి ఉండగా 80 క్యూసెక్కులకు మించి విడుదల చేయడం లేదని తెలుస్తోంది. దీంతో ఆయకట్టు చివరి భూములకు సాగునీటి కొరత ఏర్పడుతోందని రైతులు ఆరోపిస్తున్నారు.

తూములు, షట్టర్లు ఏర్పాటు చేయాలి



డిజైన్ డిశ్చార్జి ప్రకారం నీరు విడుదలయ్యేలా చూడాలి.మెయిన్ కెనాల్ నుంచి మేజర్లకు నీరు విడుదల చేసే సమయంలో షట్టర్లు వంగిపోయి ఉండటంతో త్వరగా తెరుచుకోకపోవడం, వారబందీ సమయంలో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి.కాలువ నీటిద్వారా చెరువులు, కుంటలను నింపేందుకు ఎడమకాల్వ మేజర్, మైనర్ కాల్వల నుంచి ఫీడర్‌చానల్స్ ఏర్పాటుచేయాలి. ఏటేటా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున వేసవిలో పశువుల కు,ఊరు ప్రజలకు నీరుదొరికేలా, వ్యవసాయభూములకు సాగునీరందేలా చెరువులను ఉపయోగంలోకి తేవాలి. చివరి భూములకు నీరందేలా చెరువు కుంటలకు తూములు ఏర్పాటు చేసి చివరి భూముల రైతులను ఆదుకోవాలి.

- వేనేపల్లి పాండురంగారావు, మట్టిమనుషులు వేదిక కన్వీనర్

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

సబ్‌డివిజన్ పరిధిలో రూ.60.60 కోట్లతో ఎడమకాల్వ మెయిన్ కెనాల్ కాల్వ కట్ట సీసీ లైనింగ్, మరమ్మతు పనుల కోసం ప్రతిపాదనలు పంపాం. మేజర్లు, మైనర్ల వద్ద షట్టర్ల మరమ్మతులు, కల్వర్ట్‌ల నిర్మాణానికి మరో రూ.25 కోట్ల విలువైన ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వ అనుమతులు రాగానే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.

- వెంకటయ్య, ఈఈ, ఎన్ఎస్పి

దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా...

● బ్రిడ్జి పైనుంచి కారు బోల్తా ● ఒకరి మృతి: ఏడుగురికి తీవ్ర గాయాలు




బ్రిడ్జి పైనుంచి సర్వీస్ రోడ్డుపై పడిన కారు, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామస్వామిగౌడ్(చికిత్స పొందుతూ మృతి చెందాడు)

బీబీనగర్, మే 23 (ఆంధ్రజ్యోతి): దైవదర్శనానికి వెళ్లి వస్తుండగా కారు బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతిచెందగా, ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఈ ఘటన జరిగింది. సీఐ ప్రభాకర్‌రెడ్డి, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన చేగూరి రామస్వామిగౌడ్ భార్య లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఎనిమిది మందితో కలిసి కారులో గురువారం సాయంత్రం యాదగిరిగుట్ట క్షేత్రానికి చేరుకున్నారు. రాత్రి అక్కడే నిద్రించి శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. బీబీనగర్ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు బ్రిడ్జిపైకి చేరుకుంటున్న సమయంలో కారు అదుపు తప్పి ఎడమ వైపు రక్షణ గోడలు ఢీకొని కింద సర్వీస్ రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న చేగూరి రామస్వామిగౌడ్‌తో పాటు భార్య లక్ష్మి, కోడలు భూమిక, ఆమె పిల్లలు మనీషా, ఏడు సంవత్సరాల కుమారుడు అఖిల్, ఐదు సంవత్సరాల కుమార్తె అక్షిత, ఏడాదిన్నర వయసున్న శ్రీయాంక, ఏడాది వయసున్న సహస్ర తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు పోలీసుల సహకారంతో కారులోంచి బయటకుతీసి ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్‌లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్ ఉప్పల్‌లోని ఓప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రామస్వామి మృతి చెందాడు. ఆయన భార్య లక్ష్మి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎల్లారెడ్డిగూడెంలో రోడ్డు దాటుతుండగా..

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఆర్టీసీ బస్సు ఢీకొన డంతో మృతి చెందింది.ఈ సంఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన లింగాల పాపమ్మ(59) చెర్వుగట్టు ఆర్చి గేటు వద్ద రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం పాపమ్మను నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయింది. పాపమ్మ కుమారుడు శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్‌పై శుభకార్యానికి వెళ్తుండగా ...




బుచ్చిరెడ్డి(ఫైల్)

చౌటుప్పల్ రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో జిరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన గూడూరు బుచ్చిరెడ్డి(59) అదే గ్రామానికి చెందిన అల్వాల్‌రెడ్డితో కలిసి బైక్‌పై వలిగొండలో రోడ్డులో శుభకార్యానికి వెళ్తుండగా వెనుక వైపు నుంచి ఓ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రగాయాలకు గురైన బుచ్చిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. అల్వాల్‌రెడ్డికి స్వల్పగాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మదకుమార్ తెలిపారు.

ఎదురెదురుగా ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురికి గాయాలు

గుండాల, మే 23 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుద్దాల గ్రామానికి చెందిన గూడ వెంకటేష్ వ్యవసాయ బావి నుంచి ఇంటికి వస్తుండగా మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన ఎండీ అల్తాఫ్ అనంతారం వైపు వెళ్తుండగా ఎదురెదురుగా వాహనాలు ఢీకొన్నాయి. గ్రామస్థులు పోలీసులకు, 108 వాహనానికి సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నత్తనడకన ఆధునికీకరణ



ఇమాంపేట వద్ద కంపచెట్లతో మూసుకుపోయిన మూసీ కాల్వ

ఏళ్లుగా సాగుతున్న పనులు

(ఆంధ్రజ్యోతి-భానుపురి)

మూసీ కాల్వలను బలోపేతం చేసి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలనే లక్ష్యం నీరుగారుతోంది. రూ.కోట్లు కేటాయించి ఏళ్లు గడుస్తున్నా పనులు మాత్రం నత్తనడకన కొనసాగుతున్నాయి. కాల్వలకు ఆధునికీకరణ పనులు చేయడానికి 2017-18లో రూ.65 కోట్లు కేటాయించి టెండర్లు ద్వారా గుత్తేదారుకు అప్పగించారు. 33 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, కాల్వలు సరిగా లేకపోవడంతో నీరు చివరకు చేరడం లేదని ఆయకట్టును తగ్గించారు. కుడి, ఎడమ కాల్వల పరిధిలోని 15 వేల ఎకరాల చొప్పున నీటిని ప్రస్తుతం అందిస్తున్నారు. ఎడమ కాల్వ వైపు సూర్యాపేట పట్టణం రోజురోజుకు విస్తరించడం, ఆయకట్టు విస్తీర్ణం తగ్గింది. చివరి ఆయకట్టు భూములకు నీటిని అందించాలని ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం రూ.65 కోట్లు కేటాయించింది. పనులు చేపట్టి ఆరు ఏళ్లు దాటినా ఇంకా పనులు కొనసాగుతున్నాయి. గుత్తేదారు బీట్(పనులను) వారీగా ఉప గుత్తేదారులకు అప్పగించుకుంటూ వస్తున్నారు. అధికారులు సరిగ్గా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల ఉపగుత్తేదారులు సక్రమంగా నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూసీ ప్రాజెక్టు 645 అడుగుల నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంది. అయితే మూసీ కాల్వల పనులు చేపట్టినప్పటి నుంచి ఎగువ ప్రాంతంలో వర్షాలు పడడం, గుత్తేదారులకు ఇతర చోట్ల పనులు ఉండడం, బిల్లులు సకాలంలో రావడం లేదని నిర్లక్ష్యం చేయడంతో పనులు పూర్తి కాలేదు. మూసీ కుడి కాల్వ పనులు 80 శాతం పూర్తి కాగా ఎడమ కాల్వ పనులు 70 శాతం పూర్తయ్యాయి. ఎడమ కాల్వలో కట్టలను వెడల్పు చేయడం, తూముల పనులు, కాల్వలకు అడ్డంగా ఉన్న కంపచెట్లను ఇంకా కొన్నిచోట్ల తొలగించలేదు. 637 అడుగుల నీరు నిల్వ ఉన్న ప్రాజెక్టులో 7 అడుగుల నీరు వస్తే నిండుకుండలా ఉంటుంది. వర్షాలు ఎగువ ప్రాంతంలో పడితే ప్రాజెక్టు నుంచి మూసీ నదిలోకి, కాల్వలకు వదలాల్సి వస్తోంది. కాల్వలకు నీటిని వదిలితే పనులు చేయడానికి అనుకూలించే పరిస్థితి ఉండదు. ఒక్కసారి నీటిని వదిలితే 15 రోజుల వరకు నీరు నిల్వ ఉంటోంది. ఇప్పటివరకు నాణ్యతా ప్రమాణాలతో చేయని పనులు, కట్టలపై పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా కనిపిస్తున్నాయి. మూసీ కాల్వలు పనులు పూర్తయితే కుడి కాల్వ ద్వారా కేతేపల్లి, నకిరేకల్, మాడ్గులపల్లి, తిప్పర్తి, వేములపల్లి మండలాల్లోని ఆయకట్టుకు సుమారు 40 కిలోమీటర్ల దూరం నీరు వెళ్లాల్సి ఉంది. ఎడమకాల్వ వైపు సూర్యాపేట, చివ్వెంల, పెన్‌పహాడ్ మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ఆయకట్టు సస్యశ్యామలమవుతోంది. ఎడమ కాల్వ 42 కిలోమీటర్ల దూరం నీరు విస్తరించి ఉంది. ఆరేళ్ల నుంచి మూసీ ప్రాజెక్టులో నీరు 630 అడుగుల నీరు ఉంటుండగా వానాకాలం, యాసంగి పంటలకు నీటిని విడుదల చేస్తున్నారు. పనులు చేయడానికి కేవలం రెండు నెలలు మాత్రమే అనుకూలంగా ఉంటోందని మూసీ అధికారులు చెబుతున్నారు. ఎడమకాల్వ పరిధిలోని యండ్లపల్లి, పిన్నాయిపాలెం, ఇమాంపేట ప్రాంతాల్లో ఆధునికీకరణ పనులు చేయాల్సి ఉంది. బ్యాకింగ్ పనులు అక్కడక్కడ పూర్తి చేసినా ఇంకా పనులు చేయాల్సి ఉంది. ఇమాంపేట వైపు ఉన్న కాల్వకు చుట్టూ కంపచెట్లను సైతం తొలగించలేదు. తూములు ఏర్పాటు చేయడానికి మాత్రం ఎక్సకవేటర్లతో గుంతలు తీశారు.

సెప్టెంబరు వరకు గడువు ఉంది

కుడి కాల్వ 90శాతం లైనింగ్ పనులు చేశాం. ఎడమ కాల్వ వైపు 70 శాతం లైనింగ్ పనులు పూర్తి చేశాం. మిగతా పనులు చేస్తున్నారు. సెప్టెంబరు వరకు గడువు ఉంది. ఎడమ కాల్వ వైపు మాత్రమే 30 శాతం పనులు చేయాల్సి ఉంది. త్వరలోనే పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించాం. నీరు కాల్వల్లో నిల్వ ఉండడంతో పనులు పూర్తి చేయలేకపోతున్నాం.

- చంద్రశేఖర్, మూసీ డీఈ, సూర్యాపేట

తూముల పనులు అసంపూర్తి

కుడి కాల్వ వైపు 30 కిలోమీటర్ల మేర కాల్వ పనులను పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. 40 తూములకు పనులు చేయాల్సి ఉండగా 25 పూర్తి చేసినట్లు చెబుతున్నారు. కొన్ని చోట్ల కట్టలను వెడల్పు చేయాల్సి ఉంది. ఎడమ కాల్వ వైపు 14 కిలోమీటర్ల వరకు పనులు పూర్తిచేశారు. దురాజ్‌పల్లి వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయంటున్నారు. ఇంకా 5 కిలోమీటర్ల వరకు పనులు చేయాల్సి ఉంది. జీఎస్టీ పెరగడంతో నిధులు సరిపోవడం లేదని మరో 8 కిలోమీటర్ల పనులు చేయడానికి నిధులు కావాలని అధికారులు అంటున్నారు. 22తూములు ఉండగా 2 తూముల పనులు మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 20 తూముల పనులు చేయాల్సి ఉంది. కాంట్రాక్టర్లు నత్తనడకన పనులను కొనసాగిస్తున్నారు.

ప్రేమించిన అమ్మాయికి పెళ్లయిందని ఆత్మహత్య



మధు(ఫైల్‌ఫొటో)

భువనగిరి రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : ప్రేమించిన అమ్మాయి పెళ్లి అయిందని, అప్పులు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలో జరిగింది. భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తుక్కాపురం గ్రామానికి చెందిన రాసాల మధు(23) ఓ యువతిని ప్రేమించాడు. అయితే ఇటీవల ఆ యువతికి వేరే వ్యక్తితో వివాహ జరిగింది. ఈ ఆందోళనకు తోడు మధుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో అటు ప్రేమించి యువతి దక్కక, ఇటు అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. కాగా తల్లి రాసాల భాగ్యమ్మ ఇంట్లోకి వచ్చి మధు చనిపోయి ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

భూమిని ఆక్రమించారు... న్యాయం చేయండి

మోత్కూరు, మే 23 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని బుజిలాపురంలో తనకున్న మూడున్నర ఎకరాల భూమిని తన అన్న కుమారులు, పక్క రైతు మరొకరు కలిసి ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని రైతు మడూరు నారాయణరెడ్డి కోరాడు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తాను పేద వాడినని, బతుకుతెరువు కోసం హైదరాబాద్ వెళ్లి వచ్చానన్నాడు. తాను వచ్చేప్పటికి తనకు భూమి లేకుండా చేశారన్నాడు. తన తండ్రికి ఏడు ఎకరాలు భూమి ఉండగా అన్నదమ్ములం పంచుకోగా తనకు మూడున్నర ఎకరాలు, తన అన్నకు మూడున్నర ఎకరాలు వచ్చిందన్నారు. ఏడు ఎకరాల్లో 4 ఎకరాలు మాత్రమే తన తండ్రి పేరున పట్టా ఉండగా అందులో సగం రెండు ఎకరాలు నా పేరున పట్టా అయ్యిందన్నారు. నాకు ఉండాల్సి మూడున్నర ఎకరాలు తన అన్నకుమారులు, పక్క రైతు కలిసి ఆక్రమించారని ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి తన భూమి తనకు ఇప్పించాలని ఆయన కోరాడు. ఈ విషయంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నాడు.

ముగ్గురు చైన్‌స్నాచర్ల అరెస్ట్

చౌటుప్పల్ రూరల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కైతాపురంలో వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెలతాడును అపహరించిన దొంగలను శుక్రవారం పోలీసులు అరెస్టుచేశారు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం కైతాపురంలో గోపన బోయిన యశోద మెడలోని బంగారు చైన్‌ను రెండు రోజుల క్రితం దొంగలు లాక్కెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు శుక్రవారం దండుమల్కాపురం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో కైతాపురం వృద్ధురాలి మెడలోని బంగారు చైన్‌ను లాక్కెళ్లినట్లు అంగీకరించారు. నిందితులు ఇటుకల ఫణిచందు, గూడల తిరుమల్, అభిషేక్‌లను అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

రెండు ఇసుకట్రాక్టర్ల పట్టివేత

మిర్యాలగూడ అర్బన్, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండుట్రాక్టర్లను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పోలీసులు శుక్రవారం పట్టుకొని కేసునమోదు చేశారు. ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తక్కెళ్లపాడు, కాల్వపల్లి గ్రామాల శివారులోని మూసీవాగునుంచి ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు కాల్వపల్లి గ్రామశివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని చూసిన డ్రైవర్లు ఇసుకలోడుతో ఉన్న రెండు ట్రాక్టర్లను రోడ్డుపై వదిలేసి పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీసులకు పట్టుబడ్డ ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ నెంబర్లు టీఎస్04యూసీ 3022, టీఎస్05యూసీ8501 ఆధారంగా విచారించగా తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన చౌగాని దశరథ, కాల్వపల్లి గ్రామానికి చెందిన గోవింద శ్రీనివాస్‌లకు చెందిన ట్రాక్టర్లుగా గుర్తించి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమరవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమ వ్యాపారాలు, నకిలీ విత్తనాలు, రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎవరికైనా అక్రమ వ్యాపారాలకు సంబంధించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

'ఆసక్తికరంగా విద్యాబోధన చేయాలి'

కోదాడ, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ఆసక్తికరంగా, అర్థవంతంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని సూర్యాపేట జిల్లా కోదాడ ఎంఈవో ఎండీ సలీంషరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగో రోజు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబెక్టుల్లో బోధన సామర్థ్యం పెంపొందేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కండేయ, ఖాజామియా, వేణుకుమార్, శ్రీనివాసరెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేశ పౌరులను కాల్చిచంపడమే యుద్ధమా?

● ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపివేయాలి : జూలకంటి



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మే 23(ఆంధ్రజ్యోతి): కగార్ పేరుతో దేశ పౌరులను కాల్చి చంపడమే యుద్ధమా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పహల్గాం దాడి సంఘటనకు పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయిన మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గడ్‌లో 27మంది భారతీయులను కాల్చి చంపడం దుర్మార్గమన్నారు. శత్రుదేశాలతో శాంతికి ప్రయత్నిస్తూ, శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించిన మావోయిస్టులను, ఆదివాసీలను గడువు విధించి చంపుతామని ప్రకటించడం రాజ్యాంగ నియమాలకు విరుద్ధమన్నారు. అంతిమ యుద్ధం పేరుతో అడవుల్లో సాగిస్తున్న దాష్టీకంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. మత విద్వేషకులను, దేశ విచ్ఛిన్నకారులను అరికట్టాల్సిన భారత జవాన్లను ఆదివాసి సమస్యలపై పోరాడుతున్న నక్సలైట్లను చంపేందుకు వినియోగించడం దుర్మార్గమన్నారు. అటవీ సంపదను బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారన్నారు. తక్షణమే యుద్ధాన్ని ఆపి, శాంతి చర్చలకు ఆహ్వానించాలన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ నాయకులు డబ్బికార్ మల్లేష్, పార్టీ పట్టణ నాయకులు మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శి రవినాయక్, సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, పతాని శ్రీనివాస్, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

నక్సలైట్లు కూడా దేశ పౌరులే

● ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ● ఎన్‌కౌంటర్లు ఆపి చర్చలు జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడుతున్న నక్సలైట్లు కూడా దేశ పౌరులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో జరిగిన సీపీఐ 7వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు బూటకపు ఎన్‌కౌంటర్‌లను ఆపి శాంతి చర్చలకు పిలవాలన్నారు. శాంతి చర్చలకు అవకాశం ఉన్నా కేంద్ర ప్రభుత్వం వారిని చంపుకుంటూ పోతుండటాన్ని ప్రజాసంఘాలు ఖండించాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర శూన్యమని, అలాంటి పార్టీ దేశభక్తి గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ పాలకుల చేతిలో భారతదేశం బందీ కాగా కాంగ్రెస్-కమ్యూనిస్టులే పోరాటంచేసి బానిస సంకెళ్లు తెంచిన విషయాన్ని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో కార్మికులు, కర్షకులకు బదులుగా కార్పొరేట్లు లాభపడ్డారన్నారు. మతాన్ని అడ్డుగా పెట్టుకుని బీజేపీ రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని, రైతుల జీవితం అన్యాయమైందన్నారు. పదేళ్ల రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అధికారం కాపాడుకోవటానికి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి అప్రజాస్వామికపు విధానాలకు కేసీఆర్ తెరలేపారని విమర్శించారు. నన్ను నిలువునా కోసినా డబ్బులు ఇవ్వలేనంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజాన్ని అభద్రతా భావంలోకి నెట్టేలా ఉన్నాయన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి సాగుతున్నా, ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లొడంగి శ్రవణ్‌కుమార్, మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వెంపటి శ్రీనివాస్, సంగిశెట్టి శ్రీనివాస్, ఎనుగుల గోపాల్‌రెడ్డి, వనం వాసుదేవ్, పులుసాని అనంతరెడ్డి, నాగయ్య, పెండ్యాల పద్మ పాల్గొన్నారు.

కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్

● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో సీఎం రేవంత్‌రెడ్డి పేరు నమోదు చేయడంతో ఆయన చేసిన అవినీతి బట్టబయలైందని, దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి కుడితిలో పడిన ఎలుక మారిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నార్కట్‌పల్లిలోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలిస్తే పదవులు ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రలోభపెట్టాని ఈడీ కేసు నమోదు చేసిన చార్జ్‌షీట్‌లో పేర్కొనడంతో సీఎం అవినీతి బండారం వెలుగుచూసిందన్నారు. సీఎం రేవంత్ మామ సూదిని పద్మారెడ్డి స్వయంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేదని చెప్పడంతో కాంగ్రెస్ నేతలు అయోమయానికి గురయ్యారన్నారు. కేసీఆర్ హయాంలో దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీయించారని చిరుమర్తి విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, తరాల బలరాం, యానాల అశోక్‌రెడ్డి, కొండూరు శంకరయ్య, బలరాం పాల్గొన్నారు.

తీవ్రవాదాన్ని పెంచి పోషించిన కాంగ్రెస్

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి



తిరంగ యాత్ర ర్యాలీలో పాల్గొన్న మనోహర్‌రెడ్డి, నాయకులు

చౌటుప్పల్ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): దేశాన్ని ఐదు దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలకోసం తీవ్రవాదాన్ని పెంచి పోషించిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో శుక్రవారం సాయంత్రం బీజేపీ ఆధ్వర్యంలో తిరంగాయాత్ర నిర్వహించారు. యాత్రలో పాల్గొన్న మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేశం విచ్ఛిన్నం కావడానికి కాంగ్రెస్ కారణమని, ఒక వర్గానికి కాంగ్రెస్ పాలకులు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంతో తీవ్రవాదం వటవృక్షంగా మారిందన్నారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా త్రివిధ దళాలు తగిన గుణపాఠం చెప్పాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రామనగోని శంకర్, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, నాయకులు కె. అశోక్, ముత్యాల భూపాల్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశాలకు పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, మే 23 (ఆంధ్రజ్యోతి): రానున్న 2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించే స్పోర్ట్స్ అకాడమీలో అడ్మిషన్ల కోసం జూన్ 1 నుంచి 13వ తేదీవరకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాంతీయ క్రీడా హాస్టల్ హన్మకొండ, అథ్లెటిక్స్ అకాడమీ ఖమ్మం, సైక్లింగ్, రెజ్లింగ్ అకాడమీ, సైక్లింగ్ వెల్‌డ్రోమ్ ఓయూ, హాకీ అకాడమీ వనపర్తి, సరూర్‌నగర్, ఇండోర్ స్టేడియంలో వాలీబాల్ అకాడమీ, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, మహబూబ్‌నగర్‌లలో ఖాళీలను భర్తీ చేయడానికి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన జిల్లాకు చెందిన బాల, బాలికలు ఈ పోటీలకు హాజరుకావాలన్నారు.

పచ్చిరొట్ట ధరల పెంపుతో రైతులపై భారం



రైతు సంక్షేమమే లక్ష్యమని ప్రభుత్వం ఓవైపు చెబుతూనే మరోవైపు విత్తనాలు, ఎరువుల ధరలు పెంచి వారిపై మోయలేని భారం వేస్తోంది. రైతులు వానాకాలం సీజన్‌లో సాగుకు సమాయత్తం అవుతున్న తరుణంలో ప్రభుత్వం పచ్చిరొట్ట విత్తనాల ధరలు అమాంతం పెంచి రైతులకు షాకిచ్చింది. విత్తనాల ధరలు రెట్టింపు చేయడమే కాకుండా సబ్సిడీని కూడా కుదించింది.

(ఆంధ్రజ్యోతి-నిడమనూరు)

● పచ్చిరొట్ట విత్తనాల ధరలు పెంపు ● 60 నుంచి 50 శాతానికి సబ్సిడీ కుదింపు ● వానాకాలం సాగుకు ముందు పెంచిన ప్రభుత్వం

గత వానాకాలం సీజన్‌లో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు 60 శాతం సబ్సిడీపై అందించారు. కానీ ఈ సీజన్‌కు ముందే ధరలు పెంచడంతోపాటు సబ్సిడీని కూడా 60నుంచి 50 శాతానికి తగ్గించారు. భూమిని సారవంతం చేసి, పంటల దిగుబడులకోసం దోహదం చేసే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాల ధరలు చూసి రైతులు లబోదిబోమంటున్నారు. పంటలు సాగు చేసే ముందు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను పొలంలో చల్లుతారు. ఏపుగా పెరగ్గానే పొలంలోనే కలియదున్ని ఎరువుగా మార్చుకొని నేలను సాగుకు సిద్ధం చేసుకుంటారు. అయితే ఈ ఏడాది పచ్చిరొట్ట విత్తనాల ధరలను ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా భారీగా పెంచింది.

గతేడాదితో పోలిస్తే..

గత ఏడాది జీలుగ విత్తనాల ధర కిలోకు రూ.93, జనుము విత్తనాల ధర కిలో రూ.90, పిల్లిపెసర విత్తనాల ధర కిలోకు రూ.135కు లభించాయి. 30కిలోల జీలుగ విత్తనాల సంచి ధర రూ.2,790 ఉండగా 60 శాతం సబ్సిడీపై రూ.1116కు, 40కిలోల జనుము విత్తనాల సంచి రూ.3620 ఉండగా 60 శాతం సబ్సిడీపై రూ.1448, అదే విధంగా 20 కిలోల పిల్లిపెసర విత్తనాల సంచి ధర రూ.2710 ఉండగా 60 శాతం సబ్సిడీపై రూ.1084లకు అందించారు. కానీ ఈ ఏడాది జీలుగ విత్తనాల ధరను కిలోకు రూ.93నుంచి ఒక్కసారిగా రూ.142.50కు పెంచారు. జనుము విత్తనాల ధరను కిలోకు రూ.90నుంచి రూ.125.50కు పెంచారు. అదేవిధంగా పిల్లిపెసర విత్తనాల ధరను కూడా కిలోకు రూ.135నుంచి రూ.205.50కు పెంచారు. ధరలు పెంచడంతోపాటు సబ్సిడీలో కూడా 10శాతం కోత పెట్టారు. అంటే రైతులు గత సీజన్‌లో కొన్న ధరలకు రెట్టింపు ధరలకు ఈ సీజన్‌లో పచ్చిరొట్ట విత్తనాలు కొనుగోలు చేయాల్సిందే. గత సీజన్‌లో 30కిలోల జీలుగ విత్తనాలసంచి రూ.1116కు కొనుగోలు చేయగా, ఈ సీజన్‌లో రూ.2137లకు కొనుగోలు చేయాల్సి ఉంది. గతేడాది 40 కిలోల జనుము విత్తనాల సంచి రూ.1448కు కొనుగోలు చేయగా, ఈ సీజన్‌లో మాత్రం రూ.2510కు కొనాల్సిందే. అదేవిధంగా పిల్లిపెసర విత్తనాలు కూడా గతంలో 20కిలోల సంచి రూ.1084కు అందించగా, ఈ ఏడాది రూ.205.50కు అందిస్తున్నారు. పెంచిన ధరలు రైతులకు శరాఘాతంగా మారాయి. ఏడాదిలోనే విత్తనాల ధరలు రెట్టింపు చేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా ధరలు రెట్టింపు చేయడంతోపాటు సబ్సిడీలో కోత కూడా విధించడం తగదని వాపోతున్నారు. కాగా ఈఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 6వేల క్వింటాళ్ల జీలుగ, 690 క్వింటాళ్ల జనుము విత్తనాలను సీడ్ కార్పొరేషన్ అందుబాటులో ఉంచి, విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు విక్రయిస్తుంది.

విత్తనాలు	పాత ధర (కిలోకు)	కొత్త ధర
జీలుగ	రూ.93	రూ.142.50
జనుము	రూ.90	రూ.125.50
పిల్లిపెసర	రూ.135	రూ.205.50

సంచుల్లో ధరలు

విత్తనాలు		పాతధర	కొత్తధర
జీలుగ	30 కిలోలు	రూ.1116	రూ.2137
జనుము	40 కిలోలు	రూ.1448	రూ.2510
పిల్లిపెసర	20 కిలోలు	రూ.1084	రూ.2055



అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్

(5వపేజీ తరువాయి)

ఆస్తుల క్రయ, విక్రయదారుల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌కు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఆధునీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బోట్ సేవలు వినియోగించుకొని ఆస్తుల క్రయ, విక్రయదారులకు మెరుగైనా సేవలు అందించాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు నూతనంగా స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వచ్చింది.

ఇప్పటికే మూడు కార్యాలయాల్లో విజయవంతం

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, భువనగిరి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఎంపిక చేయగా, రెండో విడతలో అదే జిల్లాలోని బీబీనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎంపిక చేసి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చింది. ఇక్కడ ఈ ప్రక్రియ విజయవంతం కావడంతో మిగతా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సైతం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాంకేతికంగా అన్ని పనులు పూర్తయితే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిగిలిన 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సేవలను త్వరలో అందుబాటులోకి రానున్నాయి. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్‌వ్యవస్థీకరణ చేయనున్నారు. ఈ విధానంతో ఇకపై నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. 'భూభారతి' తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను తెచ్చి నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపర్చారు. నిషేధిత జాబితా స్థలాలను రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఎక్కడైనా నిషేధిత జాబితాలోని భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో ఆన్‌లైన్ తెలిసిపోయేలా వ్యవస్థను ఏర్పాటుచేశారు. నూతన స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుంది. ఉదయం 10.30 నుంచి 1.30గంటల వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. ఆస్తుల క్రయ, విక్రయదారులు స్లాట్ బుకింగ్ తరువాత లాగిన్‌లో, డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయి. స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను స్కాన్ చేసి అదే రోజున సంబంధిత ఆస్తుల కొనుగోలుదారులకు ఇస్తారు. ఒకవేళ ఏదైనా కారణంతో పెండింగ్‌లో పడితే దానికి కారణాలను అధికారులు వివరిస్తారు. పారదర్శకంగా, వేగవంతంగా స్లాట్ బుకింగ్‌ను ఉపయోగించుకునేలా యంత్రాంగం ఏర్పాటు చేస్తోంది. పైలెట్ ప్రాజెక్టుగా మూడు కార్యాలయాల్లో చేపట్టిన ఈ విధానాన్ని పూర్తిస్థాయిలో ఉమ్మడి జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు విస్తరించనున్నారు.

ఏప్రిల్‌లో పుంజుకున్న డాక్యుమెంట్లు

కొన్నాళ్లుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్తబ్దుగా ఉన్న రియల్ వ్యాపారం ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో పుంజుకుంది. 2024లో ఏప్రిల్ మాసంలో 10,443 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా, రూ.33.17కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 11,705 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా, రూ.33.08కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ఎక్కువగా ఉన్నప్పటికీ ఆదాయం స్వల్పంగా రూ.9లక్షలు తగ్గింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయి. స్లాట్ బుకింగ్ విధానం రిజిస్ట్రేషన్లశాఖ ఆదాయానికి కలసివచ్చే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ప్రభావం ఇక్కడి భూముల క్రయ, విక్రయాలపై ప్రభావం చూపింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధికంగా నల్లగొండలో 1,424 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా, సూర్యాపేటలో 1,385, యాదగిరిగుట్టలో 1,524 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి.

అన్నిచోట్ల స్లాట్ బుకింగ్‌కు సన్నాహాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటివరకు బీబీనగర్, భువనగిరి, చౌటుప్పల్‌లో స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వచ్చింది. ఈ విధానంతో సేవలు సులభంగా అందుతున్నాయి. త్వరలో మిగతా కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్ విధానం అమలులోకి వస్తుంది. ఏ రోజు నుంచి అమలు చేయాలన్నది ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు. అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నందున ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే అమలు చేస్తాం.

ఎస్.ప్రకాష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్

ప్రైవేట్‌కు రిఫర్ చేస్తే కఠిన చర్యలు

● కలెక్టర్ ఇలా త్రిపాఠి ● బాలింత మృతి ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యులు రోగులను ప్రైవేట్‌కు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. గత డిసెంబర్‌లో కాన్పుకోసం ఆస్పత్రికి వచ్చిన దామరచర్ల మండలం జైత్రం తండాకు చెందిన అడావత్ రాజేశ్వరికి వైద్యపరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగాలేనప్పటికీ సకాలంలో ప్రభుత్వ ఆస్పత్రికి పంపడంలో నిర్లక్ష్యం వహించి రాజేశ్వరి మృతికి కారణమైన మిర్యాలగూడ శిరీష ఆస్పత్రిపై మెజిస్టీరియల్ విచారణతోపాటు, శాఖాపరమైన విచారణకు ఆదేశిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కేసులో వైద్యులపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఇలాంటి ఘటనలు జిల్లాలో పునరావృతమయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోగుల అవగాహన లోపం, నిర్లక్ష్యం తదితర కారణాలతో మాతృ మరణాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మొదలుకొని, ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది గ్రామాల్లోని గర్భిణులు, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రసవం సమయంలో చేయించుకునే పరీక్షలు, తదితర అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవమయ్యే వరకు నిరంతరం ఏఎన్‌సీ చెకప్‌తోపాటు, ఈడీడీ ప్రకారం సుఖప్రసవమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈమధ్యలో ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే తక్షణమే చికిత్స అందించాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంస్థాయిలో సాధ్యం కానట్లయితే ఏరియా ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, తదితర అంశాలపై ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు, గర్భిణులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుడికి లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట, మే 23 (ఆంధ్యజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పుష్పమాలికలు, పట్టువస్త్రాలు, బంగారు, వజ్రవైడూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సహస్రనామ పఠనాలు, వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమన రీతిలో గంటపాటు పూజాపర్వం కొనసాగింది.

అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం

స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి సువర్ణ పుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. ఆగమశాస్త్ర రీతిలో వేడుకలు నిర్వహించిన అర్చకులు వేకువజామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపి పంచామృతాలు, వేదమంత్ర పఠనాలతో అభిషేకం, తులసీదళాలు, కుంకుమతో ఈర్చించారు. ప్రాకార మండపంలో హోమం, నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాల్ అమ్మవారికి పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు ఆభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించి సేవలో తీర్చిదిద్దారు. అమ్మవారి సేవను ఆలయ తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు ప్రాకార మండపంలోని అద్దాల మండపం ఊయలలో అధిష్ఠింపజేశారు. అర్చకుల వేదమంత్ర పఠనాలు, ఆస్థాన విద్వాంసులచే మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నిరాజనాల మధ్య ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల నుంచి రూ.32,77,444 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. కాగా, హైదరాబాద్‌కు చెందిన భక్తుడు ప్రశాంత్‌రెడ్డి తులం బంగారు గొలుసు బస్టాండ్ ప్రాంగణంలో పోగొట్టుకున్నాడు. అయితే అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు భాస్కర్‌కు కనిపించడంతో వెంటనే మైక్ ద్వారా అనౌన్స్ చేసి గొలుసును తిరిగి భక్తుడికి అందజేశారు.

కమనీయం మట్టపల్లివాసుడి కల్యాణం

మఠంపల్లి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి లక్ష్మీనృసింహుని క్షేత్రంలో శుక్రవారం రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత స్వామివారి నిత్యాకల్యాణం కమనీంగా సాగింది. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారు రాజలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత భక్తవత్సలునికి నిజాభిషేకం, నిత్యార్చనలు చేశారు. అదేవిధంగా కృష్ణమ్మకు మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర కృష్ణానదికి పసుపు, కుంకుమార్చనలు, అభిషేకాలు, చీరసారె సమర్పించి, దీపాధనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో నవీన్ పాల్గొన్నారు.

తునికినూతలతండాలో

నీటి సమస్య పరిష్కారానికి కృషి

● తండాను సందర్శించిన మిషన్ భగీరథ అధికారులు



తాగునీటి సమస్యపై స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తిరుమలగిరి(సాగర్), మే 23(ఆంధ్రజ్యోతి): తునికినూతలతండాలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. కృష్ణపట్టె ప్రాంతంలోని తునికినూతలతండాలో మిషన్ భగీరథ నీళ్లు పలు ఇళ్లకు సరఫరా కాకపోవడంతో 'లీకేజీ నీళ్లే దాహార్తి తీరేందుకు ఆధారం' అనే శీర్షికన శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైంది. కలెక్టర్ ఇలాత్రిపాఠి స్పందించి సమస్యకు కారణాలను తెలుసుకొని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ఏఈఈలు ప్రదీప్‌రెడ్డి, గోపాలకృష్ణ శుక్రవారంతండాకు వచ్చారు. ఈ సందర్భంగా భగీరథ నీళ్లు రాకపోవడంతో స్థానికులు లీకేజీ వాటర్‌ను పట్టుకుంటున్న ఎయిర్‌వాల్వ్ వద్దకు వచ్చి పరిశీలించారు. అదేవిధంగా ఇళ్లకు నీళ్లు అందని వారితో మాట్లాడి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. అయితే తండాలో కొంత మంది అక్రమంగా నల్లా కనెక్షన్లనుంచి ఎక్కువ నీటిని తీసుకుంటుండడంతో సమస్య ఉత్పన్నమైందని, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్ల వివరించారు. ప్రత్యామ్నాయంగా తండాకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వారివెంట లాలునాయక్, దేవునాయక్, బోడ్యానాయక్ తదితరులున్నారు.

శాస్త్రీయ పద్ధతులు పాటించాలి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాములమ్మ

తిరుమలగిరి(సాగర్), మే 23(ఆంధ్రజ్యోతి): రైతులు వ్యవసాయంలో నిపుణులు, శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ విధానాన్ని అవలంభించాలని కంపసాగర్‌కు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ తెలిపారు. శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా నెల్లికల్ గ్రామంలోని రైతువేదికలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల సేద్యంలో తక్కువ యూరియా, అవసరమైనమేర రసాయనాలను వినియోగించి, నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో చైర్మన్ బాలకృష్ణ, ఏఈవో రామాంజనేయులు, రాంబాబు, అభ్యుదయ రైతులు శ్రీనివాస్, అనంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సమాచారం

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

కట్టంగూరు, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామానికి చెందిన కట్ట లక్ష్మమ్మ విద్యుదాఘాతంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లగాటి ప్రసన్నరాజు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కారింగు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఉట్కూరి ఏడుకొండలు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు, మాజీ సర్పంచులు మల్లెబోయిన శ్రీను, పులకరం లింగస్వామి, నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్, అశోక్, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిక ఉటుకూరు యాకోబు గుండెపోటుతో మృతి చెందాడు. చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశాడు.

మునుగోడు: మండల కేంద్రానికి చెందిన పందుల నర్సింహ అనే యువకుడు రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. నిరుపేద కుటుంబం కావటంతో తన వంతు సహాయంగా రూ.5వేలు అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వెంకన్న ఉన్నారు.

అస్తవ్యస్తంగా పంచాయతీలు

ప్రత్యేక పాలనలో ప్రజల ఇక్కట్లు - నిధులు రాక అధికారుల అవస్థలు - గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

నల్లగొండరూరల్, మే 23(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రత్యేక పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీల్లో సర్పంచుల పాలన గడువు ముగిసి ఏడాదిన్నర దాటింది. స్థానిక ఎన్నికల నిర్వహణపై ఇంకా స్పష్టత రాలేదు. పలు కారణాలతో ఎన్నికలు వాయిదా పడుతున్నాయి. దీంతో స్థానిక సంస్థల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సి నిధులు నిలిచిపోతున్నాయి. ఫలితంగా ఆయా పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లేక అధికారులు రాకపోవడంతో పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు, డ్రైనేజీల్లో పూడికతీత అస్తవ్యస్తంగా తయారైంది. పాలక మండళ్లు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేయాలనే మార్గదర్శకాలు ఉండటంతో ఏడాది కాలంగా 17వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. సిబ్బంది వేతనాలకు మాత్రమే నిధులు విడుదల్చుతుండటంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ లైన్లు, కొత్త వీధిలైట్లు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయి.

మాతృశాఖలోనే అధికారులు బిజీబిజీ

పాలకమండళ్ల రద్దయిన తర్వాత గత ఫిబ్రవరిలో ప్రభుత్వం మండల, జిల్లా స్థాయి అధికారులను పంచాయతీలకు ప్రత్యేకాధికారులుగా నియమించింది. వారు మాతృశాఖ పనుల్లోనే బిజీగా ఉంటుండటం, అదనపు బాధ్యతలు భారంగా మారుతున్నాయి. దీంతో ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతున్నారు. దీనికి తోడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం లేకపోవడంతో మెజార్టీ ఇన్‌చార్జీలు కనీసం వారానికి ఒకరోజు కూడా ఆఫీసులో కనిపించడం లేదు. ఇటు అంతర్గత వనరులు లేక, అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాక పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి.



చిన్నచిన్న అవసరాలకూ పక్క చూపులే..

వీధి లైట్లు, రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, మోటార్ల మరమ్మతులు, పార్కుల నిర్వహణ, శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టే చిన్నచిన్న మరమ్మతులకు కూడా ఎమ్మెల్యే, ఎంపీ నిధులపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో కనీసం పాడైన వీధిలైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసుకోలేని దుస్థితి. వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించే చర్యలకు నిధుల లేమి సమస్యగా మారింది. సర్పంచులు మాత్రమే కాదు. ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ప్రస్తుతం ఆయా స్థానిక సంస్థలన్నీ ప్రత్యేక అధికారుల పాలనలోనే కొనసాగుతున్నాయి. ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడం, ఆశించిన నిధులు రాకపోవడం, వెరసి ఆర్థిక సంక్షోభానికి కారణమవుతోంది. ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఫైనాన్స్ నుంచి వచ్చే నిధులు గతేదాది నుంచి రాకపోవడం, వివిధ రకాల కారణాలతో తరచూ ఎన్నికలను వాయి దా వేస్తుండటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏడాదిన్నరగా గ్రామంలో అభివృద్ధి పనులు లేక ప్రజల అవస్థలు పడుతున్నారు.



చిత్తడిగా మారిన నల్లగొండ నర్సింగ్‌బట్ల రహదారి

● నల్లగొండ మండలంలోని గుండ్ల గ్రామంలోని నల్లగొండ నుంచి నర్సింగ్‌బట్ల గ్రామానికి వెళ్లే ప్రధానమైన రహదారి అతుకుల బొంతగా మారింది. ఈ రోడ్డు గుండా సుమారు పది, పదిహేను గ్రామాలకు చెం దిన ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అంతేకాకుండా ఈ రోడ్డు ద్వారా నర్సింగ్‌బట్ల, చెన్నుగూడెం నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్తుంటారు. దీంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడాయి. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..

అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు - పట్టించుకోని అధికారులు

కనగల్, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బుడుమర్లపల్లి గ్రామంలో కనగల్ - చండూరు ప్రధాన రహదారిపై పలుచోట్ల గోతులు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనా లు రాకపోకలు కొనసాగుతాయి. అయితే చిన్నపాటి వర్షానికే రోడ్డు మీద వర్షం నీరు చేరుతుంది. నీటి గుంతల్లో వాహనాలు పడిపోయి ప్రమాదాలు జరగటం పరిపాటిగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు గుంతల్లో పడి పలువురు గాయాలపాలవుతున్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో సమస్య తీవ్రంగా ఉంటు ందని ప్రయాణికులు వాపోతున్నారు. రోడ్డుపై ఏర్పడిన గోతులు పూడ్చి వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



కనగల్ మండలం బుడుమర్లపల్లిలో అధ్వానంగా తయారైన రహదారి

జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి కోమటిరెడ్డి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో ఘనంగా మంత్రి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నల్లగొండటౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో కలిసి పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి నల్లగొండ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ మంత్రి వెంకట్‌రెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేయడంలో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మహిళా కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని నెహ్రూగంజ్ ప్రాంతంలో వడ్డేపల్లి కాశీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకి, జనరల్ సెక్రటరీ నూరెడ్డి సరస్వతి, సెక్రటరీ సదాలక్ష్మి, నవనీత పాల్గొన్నారు.

జిల్లాలోని పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేక్ కట్ చేసి స్వీట్లను కార్యకర్తలకు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు.



శాలిగౌరారం మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

● శాలిగౌరారం: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సంబురాల్లో పార్టీ మండల అధ్యక్షుడు సమరంరెడ్డి, నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, కట్టంగూరి సురేందర్‌రెడ్డి, మార్కెట్ క మిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్ చైర్మన్ సీఎం రెడ్డి, బొడ్డు నగేష్, నాయకులు వేముల గోపినాథ్, గణేష్, పరశురాం, అరుణ్‌కుమార్, సైదయ్య, వెంకన్న పాల్గొన్నారు.

● కేతేపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పి.శేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాసయాదవ్, నాయకులు బొజ్జ సుందర్, బీరం జాన్‌రెడ్డి, కోట పుల్లయ్య, వెంకటనర్సయ్యయాదవ్, జి.ప్రభాకర్, ఎన్.మంగమ్మ, అంజన్‌కుమార్, ముత్తయ్య, ఎ.వీరాచారి పాల్గొన్నారు.

● కట్టంగూరులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, నాయకులు చెరుకు యాదగిరి, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సాయిల్, ఎల్లయ్య, శ్రీను, గోపి, సైదులు, రాజశేఖర్, వెంకన్న, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

● చిట్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, లక్ష్మీనర్సింహ, కృష్ణ, వెంకటేశం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, యాదయ్య, ప్రసాద్, కోటయ్య, బిక్షమయ్య, కొండల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

● కనగల్: కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హైదరాబాద్‌లోని మంత్రి ఆయన నివాసం వద్ద శుక్రవారం కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛాలను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా నాయకుడు గోలి జగాల్‌రెడ్డి, గోలి నర్సిరెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, శ్రవణ్‌కుమార్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



శాలిగౌరారం: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంత్రికి రేషన్‌డీలర్ల సంఘం శుభాకాంక్షలు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాగరాజు

నల్లగొండ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రేషన్‌డీలర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు మంత్రి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు రేషన్‌డీలర్లు ఉన్నారు.

పంపిణీకి జీలుగ విత్తనాలు సిద్ధం



ఎరువులను పరిశీలిస్తున్న ఏవో పురుషోత్తం

కేతేపల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌లో రైతులు పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేసేందుకు జీలుగ విత్తనాలు సబ్సిడీపై పంపిణీకి అందుబాటులో ఉన్నాయని ఏవో పురుషోత్తం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాంలోని గుమతి చేసిన జనుము విత్తనాల బ్యాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట భూముల్లో పచ్చిరొట్ట ఎరువుగా జీలుగ సాగు చేయడం వల్ల భూసారం పెరిగి ఎరువుల వినియోగం తగ్గుతుందన్నారు. పూతదశలో పచ్చిరొట్ట పంటలను నేలలో కలియదున్నడం వల్ల భూమికి నత్రజని స్థిరీకరణ జరిగి భూసారం పెరుగుతుందన్నారు. 30 కిలోల జనుము విత్తనాల బ్యాగు సబ్సిడీపై రూ.2137.50లకు లభిస్తుందన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డుతో మండల వ్యవసాయ శాఖ కార్యాలయానికి రావాలని ఆయన సూచించారు. ఆయన వెంట పీఏసీఎస్ సిబ్బంది ఎన్.సులోచన, శ్రీను ఉన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ అన్నారు. నార్కట్‌పల్లిలోని కామినేని వైద్య విద్య కళాశాల (కిమ్స్) ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రి వైద్యులే గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేయడం సంతోషకరమన్నారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో కిమ్స్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌సింగ్ కూడగి, సూపరింటెండెంట్ రామ్మోహన్‌రావు, హెచ్‌వోడీ మారుతి శర్మ, శిబిరం ఇన్‌చార్జి డాక్టర్ హర్షిత పాల్గొనగా డాక్టర్లు శంకర్, మౌనిక, విష్ణుప్రియ వైద్యపరీక్షలు నిర్వహించారు. హెల్త్ అసిస్టెంటు నాగేష్, పీఆర్‌వో కొప్పు చంద్రశేఖర్, పర్రెపాటి గోపాల్, స్వామి, యాదగిరిరెడ్డి, సైదులు, ఓంప్రకాష్, ఫార్మా, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం సహాయనిధి

నాంపల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో 31 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నేతల కొండల్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, నాయకులు గజ్జల శివారెడ్డి, వెంకటయ్య గౌడ్, బట్టు జగన్ యాదవ్, చందుయాదవ్, చిలుకూరు భిక్షం, కోరే కిషన్, జంపాల సైదులు, సంగం గణేష్, పంగ కొండయ్య పాల్గొన్నారు.

శాపల్లి దేవస్థానంలో పంచామృతాభిషేకాలు



పంచామృతాభిషేకం చేస్తున్న అర్చకస్వామి

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శాపల్లి కమలాద్రి లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఏపీ రజక సంఘం రాష్ట్ర నాయకుడు అక్కెనపల్లి లక్ష్మయ్య నిర్వహించిన పంచామృతాభిషేకాల వేడుకకు పలువురు భక్తులు హాజరయ్యారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు కారంపూడి నర్సింహచార్యులు పూజాదికాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలి

- డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు

కనగల్, మే 23 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి హాని కలిగిస్తూ మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు అన్నారు. కనగల్ గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణపై శుక్రవారం జీపీ కార్యదర్శులకు, వర్కర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా రూపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం కారణంగా పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా సేకరించాలని జీపీ వర్కర్లకు సూచించారు. తడిచెత్తను వినియోగించి కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగించటం వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, ఎంపీవోలు పర్వేజ్, సుమలత సూపరింటెండెంట్ అండాలు, ఏపీవో సుధాకర్, ఈసీ మహేశ్వరం రమేష్, కార్యదర్శులు వీరబాబు, ఖాసీం టీఏ యాదయ్య పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలను నివారించాలి: శ్రీశైలం

నల్లగొండరూరల్, మే 23(ఆంధ్రజ్యోతి): కల్తీ విత్తనాలను నివారించాలని రైతు సఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండా శ్రీశైలం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత సంవత్సరం కల్తీ విత్తనాలు దొరికిన ప్రాంతాల్లో నిఘా పెట్టాలని, రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనిచో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు



ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు వీరేశం, సామేలు

నార్కట్‌పల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల అభ్భిద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు ముఖ్యమంత్రిని కోరారు. హైద్రాబాద్‌లోని సీఎం నివాసంలో శుక్రవారం వారు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. వారి వెంట నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బండ సాగర్‌రెడ్డి, బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు తదితరులు ఉన్నారు.

హాలియాకు తాగునీరు

(5వ తరువాయి)


ద్వారా తాగునీటిని సరఫరా చేసేవారు. ఉదయ సముద్రం ద్వారా నల్లగొండ పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తుండటంతో ప్రస్తుతం ముప్పారం తాగునీటి పథకం మూలన పడింది. పెరుగుతున్న జానాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరా లేకపోవడంతో మళ్లీ నిడమనూరు చెరువును రిజర్వాయర్‌గా మార్చే అంశం తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం తాగునీటి అవసరాలు పూర్తిగా తీర్చలేకపోతోంది. దీంతో ఇటీవల ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశమై నిడమనూరు చెరువును రిజర్వాయర్‌గా మార్చి తాగునీటిని సరఫరా చేసే అంశాన్ని చర్చించారు. నిడమనూరు చెరువు గొలుసుకట్టు చెరువుల్లో భాగంగా ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసి ఎగువన ఉన్న చెరువులు నిండితేనే నిడమనూరు చెరువు నిండుతుంది. చెరువ చెంతనే సాగర్ ఎడమకాల్వ ఉంటుంది. గతంలో నిడమనూరు చెరువ రిజర్వాయర్‌గా ఉన్నప్పటికీ సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూములుగానీ ఫీడర్ చానళ్లు గానీ ఏర్పాటు చేయలేదు. మేజర్లకు నీటిని విడుదల చేస్తే పొలాల నుంచి పంట కాల్వల మీదుగా చెరువులోకి నీరు వచ్చేది.

దీంతో సరైన వర్షాలు లేకపోతే చెరువు ఎడారిగా మారేది. రెండేళ్లుగా సరైన వర్షాలు లేకపోవడంతో చెరువు ఎండిపోయి ఉంది. ఈ చెరువు ఆధారంగా ఎంతోమంది రైతులు, మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. వందలాది ఎకరాల్లో చెరువు విస్తరించి ఉన్నా, నీరులేకపోవడంతో చాలామంది ఆక్రమించి సేద్యం చేసుకుంటున్నారు. చెరువు నిండినప్పుడు ఆక్రమిత భూములు మునిగిపోతాయని కొందరు రాత్రి సమయాల్లో తూములు ఎత్తి చెరువు నుంచి నీటిని ఖాళీ చేస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రత్యేక తూము ఏర్పాటు చేస్తే వేసవిలో సాగర్ కాల్వలకు నీటిని నిలిపివేసే సమయంలో తూము ద్వారా చెరువును నింపే అవకాశం ఉంటుంది. దీంతో చెరువు నిత్యం నీటితో నిండుకుండలా ఉండి సాగు, తాగునీటి అవసరాలు తీర్చే అవకాశం ఉంటుంది. ఈ మేరకు కలెక్టర్, రెవెన్యూ, ఐబీ అధికారులు త్వరలో చెరువును సందర్శించి ప్రత్యేక తూము ఏర్పాటును పరిశీలించనున్నారు. చెరువును రిజర్వాయర్‌గా చేసే ప్రతిపాదన కార్యరూపం దాల్చితే ప్రయోజనం కలుగుతుంది.

సాగర్ నీటితో చెరువు నింపే ప్రయత్నం

నిడమనూరులోని నల్లచౌట చెరువును సాగర్ ఎడమకాల్వ నీటితో నింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూములు లేవు. ఈ మేరకు చెరువును సాగర్ నీటితో నింపేందుకు ప్రత్యేక తూము (ఓటీ) ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించడం జరుగుతుంది. త్వరలో ఉన్నతాధికారులు చెరువును పరిశీలించనున్నారు.

\- శివరాత్రి శ్రీనివాస్, ఐబీ డీఈ



- పౌరులను కాల్చిచంపడమే యుద్ధమా? : జూలకంటి
- నక్సలైట్లు కూడా దేశ పౌరులే : ఎమ్మెల్సీ నెల్లికంటి
- కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ : చిరుమర్తి
- తీవ్రవాదాన్ని పెంచి పోషించిన కాంగ్రెస్ : గంగిడి

● హాట్ హాట్ పొలిటికల్ కామెంట్స్ 7లో..



చివరి భూములకు సాగు నీటి అవస్థలు

- సకాలంలో ప్రారంభింకాని కాల్వల మరమ్మతు పనులు
- డిజైన్ డిచార్జ్ కంటే తక్కువ నీటి విడుదలతో నెరవేరని లక్ష్యం
- రూ.60.60కోట్లతో లైనింగ్ మరమ్మతుకు ప్రతిపాదనలు

6



నత్తనడకన మూసీ కాల్వల ఆధునికీకరణ

- మూసుకుపోతున్న మూసీ కాల్వలు
- 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.65కోట్లకు టెండర్
- కుడి కాల్వ పనులు 80శాతం పూర్తి
- ఎడమ కాల్వ పనులు 70శాతం పూర్తి
- అసంపూర్తిగానే తూముల పనులు

నిడమనూరు చెరువు నుంచి

హాలియాకు తాగునీరు



నిడమనూరు మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు

- ప్రణాళికలు రూపొందిస్తున్న అధికారులు
- ప్రత్యేక తూము ఏర్పాటుకు చర్యలు
- సాగర్ నీటితో నేరుగా చెరువు నింపేందుకు ఏర్పాట్లు
- గతంలోనూ నల్లగొండకు నీరు
- ఇక నుంచి చెరువు నిత్యం నిండుకుండ

నిడమనూరు, మే 22 (ఆంధ్రజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని నల్లచౌట చెరువు నుంచి హాలియా మునిసిపాలిటీ ప్రజలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందుకోసం నిడమనూరు చెరువును మళ్లీ రిజర్వాయర్‌గా మార్చేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. పక్కనే ఉన్న నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటితో ఈ చెరువును నింపనున్నారు.

నిడమనూరు మండల కేంద్రంతో పాటు హాలియా పట్టణానికి నల్లచౌట చెరువు నుంచి తాగునీటిని అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాగర్ నీటితో చెరువును నింపేందుకు ప్రత్యేక తూము(ఓటీ) ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. గతంలోనూ నిడమనూరు చెరువు రిజర్వాయర్‌గా ఉండేది. సాగర్ నీటితో చెరువును నింపి సమ్మర్ స్టోరేజీ ట్యాంకుతో నల్లగొండ పట్టణానికి వేసవిలో మూడ్రోజులు తాగునీటి పథకం

మిగతా 8వ పేజీలో...



అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో

స్లాట్ బుకింగ్

- జూన్ 2 నుంచి ప్రారంభమయ్యే అవకాశం
- సాంకేతికంగా మార్పులు, చేర్పులు ప్రారంభం
- ఇప్పటికే మూడు సబ్‌రిజిస్ట్రేషన్ విజయవంతం
- 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి

రాష్ట్ర ప్రభుత్వం స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ లో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విజయవంతమైంది. దీం తో జూన్ 2 నుంచి మరో 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన స్లాట్ బుకింగ్ విధానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రభుత్వ ఆదేశా లు రాగానే చండూరు, దేవరకొండ, హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ,మోత్కూరు, నకిరేకల్, నల్లగొండ, నిడమనూరు, రామన్నపేట, సూర్యాపేట, యాదగిరిగుట్ట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానంలో అమలులోకి రానుంది. అందుకు సంబంధించిన సాంకేతిక మార్పుల్లో యంత్రాంగం నిమగ్నమైంది. ఈ విధానంలో కేవలం 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తవుతుంది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

ఆస్తుల క్రయ, విక్రయదారులకు పారదర్శకంగా, అవినీతి రహితంగా మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన స్లాట్ బుకింగ్‌తో పా టు బయోమెట్రిక్ విధానాన్ని తీసుకువచ్చింది. ప్రస్తుతం స్లాట్ బుకింగ్ లేని కార్యాలయాల్లో ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు కనీసం గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతోంది. అదే స్లాట్ బుకింగ్ విధానం అమలులోకి వచ్చిన భువనగిరి, చౌటుప్పల్, బీబీనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతోంది. ఈ ఏడాది మార్చి నెలలో హైదరాబాద్‌లో స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖపై సమీక్ష సందర్భంగా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

- మిగతా 7వ పేజీలో...

స్లాట్ బుకింగ్ ప్రయోజనాలు ఇలా..

పబ్లిక్ డేటా ఎంట్రీ (పీడీఈ) సిస్టమ్‌లోని రిజిస్ట్రేషన్లశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచిన స్లాట్ బుకింగ్ మాడ్యుల్ ద్వారా, అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉండే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుకింగ్‌తో సమయం ఆదా అవుతుంది. అనధికారిక కార్యకలాపాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు తగ్గుతాయి. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరాలు తగ్గుతాయి.

డిజిటల్ క్యూఆర్ కోడ్ అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ అవసరాల కోసం గంటల తరబడి ఎదురుచూసే విధానానికి స్వస్తి పలికింది. ఇప్పటికే పైలట్‌గా ప్రాజెక్టుగా అమలైన బీబీనగర్, చౌటుప్పల్, భువనగిరి కార్యాలయాల్లో ఈ విధానం విజయవంతం కావడంతో దీన్ని పూర్తిస్థాయిలో మిగతా 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలుచేయనున్నారు. ముందుగా స్లాట్ బుక్ చేసుకుని ఆ సమయానికి కార్యాలయానికి వెళ్తే రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా కొత్తగా డిజిటల్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చారు. నూతన విధానం అమలులోకి రావడంతో కార్యాలయాల్లో పనులు వేగవంతంగా జరుగుతుండటంతో ఆస్తుల క్రయ, విక్రయదారులకు సమయం ఆదా అవుతుంది.



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డీఈవో భిక్షపతి

గుణాత్మక విద్య అందించాలి

డీఈవో భిక్షపతి

మిర్యాలగూడ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని డీఈవో భిక్షపతి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఆధునిక బోధన పద్ధతులను అవలంబించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందే ప్రతీ ఉపాధ్యాయుడు ఐదు రోజుల శిక్షణ తీసుకోవాలని సూచించారు. జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పట్టణంలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాలను సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్‌తో విద్యాబోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు బాలాజీనాయక్, బాలునాయక్, వరలక్ష్మి, మధుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల: ఉపాధ్యాయలకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని తమ బోధన, అభ్యాసన కార్యక్రమాలను మెరుగుపరుచుకోవాలని ఏఎస్‌పీడీ (ఎస్ఎస్ఏ) రాధారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి కోరారు. చిట్యాల పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం వారు వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంతో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న విషయాలను పాఠశాలలో అమలుచేస్తూ విద్యార్థుల ప్రతిభ మెరుగుపరచాలని కోరారు. అనంతరం డీఈవో భవిత కేంద్రాన్ని సందర్శించి చేయాల్సిన మరమ్మతుల గురించి ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో పానుగోతు సైదానాయక్, రీసోర్స్ పర్సన్స్ కరుణాకర్, అశోక్‌రెడ్డి, అంజయ్య, రెహనాకౌసర్, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తునికినూతలతండాలో

నీటి సమస్య పరిష్కారానికి కృషి

● తండాను సందర్శించిన మిషన్ భగీరథ అధికారులు

7

పచ్చిరొట్ట ధరల పెంపుతో

రైతులపై మరింత భారం

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్

నల్లగొండటౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రోత్సహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు, వ్యవసాయ అధికారులతో వానాకాలం వ్యవసాయ సాగు సంసిద్ధతపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వరి, పత్తి వంటి సంప్రదాయ పంటలే కాకుండా, కూరగాయలు, పండ్ల, వాణిజ్య పంటలు సాగు చేయడం, ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించే వరి, పత్తి పంటలలో శ్రమ ఎక్కువ, ఆదాయం తక్కువగా ఉండడం, పంట అమ్మకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం, అకాల వర్షాల వంటి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని, ముఖ్యంగా కంది, కూరగాయలు, పండ్ల తోటలు, అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల గురించి వారికి వివరించాలని సూచించారు. ఉద్యాన పంటలు, నూతన వంగడాల సాగుకు సంబంధించి ప్రతి 2 మండలాలను కలిపి ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి మార్కెటింగ్‌కు ప్రోత్సాహం కల్పించేలా నెలలోపు ప్రతిపాదనలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు సబ్సిడీ, డ్రిప్ వంటి సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ వ్యవస్థాపకులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించేందుకు రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, ప్రభుత్వం సమగ్రమైన ఆలోచనతో ముందుకు వెళ్లాలని అన్నారు. చందంపేట అభ్యుదయ రైతు పద్మారెడ్డి సేంద్రియ వ్యవసాయం, చండూరు మండలం జక్కులవారిగూడెంకు చెందిన జక్కుల వెంకటేష్ ప్రకృతి సాగులో వారు అవలంబిస్తున్న విధానాల గురించి వివరించారు. నిడమనూరు మండలం గుంటుపల్లికి చెందిన రైతు నవీన్‌రెడ్డి మార్కెటింగ్ గురించి, కేవీకే కోఆర్డినేటర్ శ్రీనివాస్, అభ్యుదయ రైతులు కొట్టం సత్తిరెడ్డి, శ్రీనివాస రావు, మందడి గోపాల్‌రెడ్డి, పల్లె జగన్, కనగల్ రాంరెడ్డి, బొద్దుపల్లి ఈదయ్య, పెద్దఊర పాత ఎల్లయ్య, ఐలాపురం వెంకన్న నూతన పద్ధతిలో పండిస్తున్న ఉద్యాన, కూరగాయల సాగు, పామాయిల్ తోటల పెంపకం, ప్రకృతి వ్యవసాయం, లాభాలు, దిగుబడులు తదితర అంశాలపై వివరించారు. అనంతరం కూరగాయల సాగు, పామాయిల్‌పై ప్రభుత్వం రూపొందించిన కరపత్రాన్ని, బుక్‌లెట్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఉద్యానశాఖ అధికారి అనంతరెడ్డి, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, వేదికపై మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి తదితరులు

గ్రామ పాలనాధికారుల పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న గ్రామ పాలనాధికారుల స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మొత్తం 276 మంది ఈ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్‌అమిత్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. అభ్యర్థులు ఉదయం 9గంటలకు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని, 10గంటల తర్వాత అనుమతి ఉండదన్నారు. పరీక్ష 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఒరిజినల్ గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో హాల్ టికెట్‌పై అంటించి, మరో ఫొటో నామినల్‌రోల్ కోసం తీసుకురావాలన్నారు.

ప్రైవేట్‌కు రిఫర్ చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి

బాలింత మృతి ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశం 7

విద్యుత్ అధికారుల ఫోన్‌నెంబర్లు మార్పు

నల్లగొండ టౌన్, మే 23 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు, ఉద్యోగులకు కొత్త నెంబర్లను కేటాయించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సమాచారాన్ని మారిన నెంబర్లకు తెలియచేయాలని ఆయన పేర్కొన్నారు.

అధికారుల కొత్త నెంబర్లు ఇలా ..

హోదా	ఫోన్ నెంబర్
ఎస్ఈ	8712469129
డీఈటీ	8712469131
డీఈ నల్లగొండ	8712469169
డీఈ మిర్యాలగూడ	8712469394
డీఈ దేవరకొండ	8712469453
ఏడీఈ మునుగోడు	8712469170
ఏడీఈ నల్లగొండ	8712469171
ఏడీఈ నల్లగొండరూరల్	8712469172
ఏడీఈ నకిరేకల్	8712469173
ఏడీఈ మిర్యాలగూడ	8712469396
మిర్యాలగూడరూరల్	8712469397
ఏడీఈ హాలియా	8712469398
ఏడీఈ దేవరకొండ	8712469454
ఏడీఈ నాంపల్లి	8712469461
ఏఈ నల్లగొండటౌన్-2	8712469176
ఏఈ నల్లగొండటౌన్-1	8712469177
ఏఈ మునుగోడు	8712469178
ఏఈ తిప్పర్తి	8712469179
ఏఈ నల్లగొండరూరల్	8712469180
ఏఈ కనగల్	8712469181
ఏఈ చండూరు	8712469182
ఏఈ నార్కట్‌పల్లి	8712469183
ఏఈ నల్లగొండటౌన్-3	8712469185
ఏఈ గట్టుప్పల్	8712469186
ఏఈ నకిరేకల్	8712469188
ఏఈ కట్టంగూరు	8712469189
ఏఈ శాలిగౌరారం	8712469190
ఏఈ కేతేపల్లి	8712469192
ఏఈ చిట్యాల	8712469193
ఏఈ దామచర్ల	8712469399
ఏఈ త్రిపురారం	8712469400
ఏఈ మిర్యాలగూడరూరల్	8712469401
ఏఈ పెద్దవూర	8712469402
ఏఈ మిర్యాలగూడ టౌన్-1	8712469403
ఏఈ మిర్యాలగూడ టౌన్ -2	8712469404
ఏఈ నిడమనూర్	8712469405
ఏఈ వేములపల్లి	8712469406
ఏఈ హాలియా	8712469407
ఏఈ నాగార్జునసాగర్	8712469408
ఏఈ చందంపేట	8712469455
ఏఈ డిండి	8712469457
ఏఈ దేవరకొండ	8712469458
ఏఈ పీఏపల్లి	8712469459
ఏఈ నాంపల్లి	8712469462
ఏఈ మర్రిగూడ	8712469463
ఏఈ గుర్రంపోడు	8712469464
ఏఈ చింతపల్లి	8712469465
ఏఈ కొండమల్లేపల్లి	8712469496
ఏఈ నేరడుగొమ్ము	8712469515

తక్కెళ్లపల్లిలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు షురూ

చింతపల్లి, మే23(ఆంధ్రజ్యోతి): మండలంలోని తక్కెళ్లపల్లిలో మాడేలయ్య ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలోని రజకకులస్థులు భక్తిశ్రద్ధలతో ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. జలాధివాసం, ధాన్యాధివాసం చేపట్టారు. కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు డేరం భాస్కర్‌శర్మ, వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ, ప్రవీణ్‌కుమార్‌శర్మ, లోకా కార్తీక్ పాల్గొన్నారు.

కంప చెట్ల తొలగింపు

చింతపల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్మేడ్-వింజమూర్ గేట్ సమీపంలోని మూలమలుపుల వద్ద ఏపుగా పెరిగిన కంపచెట్లను ఎస్‌ఐ రాంమూర్తి ఆధ్వర్యంలో సిబ్బందితో శుక్రవార తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

అదును చూసి విత్తితే అధిక దిగుబడి

● శ్రావణకుమారి, ఏవో, చింతపల్లి



సరైన సమయంలో విత్తనాలు విత్తితే మంచి దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి తెలిపారు. వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నట్లు శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు.

ఇంటర్వ్యూ Interview

(ఆంధ్రజ్యోతి-చింతపల్లి)

ఆంధ్రజ్యోతి: అధిక దిగుబడులకు ఏ సమయంలో విత్తనాలు వేస్తే బాగుంటుంది ?

ఏవో: వర్షాలకు భూమి దాదాపుగా 20 సెంటిమీటర్ల లోతు వరకు తడిసినప్పుడే పత్తి, కంది, పెసర, జొన్న విత్తనాలు విత్తుకోవాలి. వర్షాలు అనుకూలంగా ఉంటే పత్తి విత్తనాలు జూన్ 10 వరకు వర్షాలు ఆలస్యమైతే జూన్ 30 వరకు విత్తుకోవచ్చు. జూన్ చివరి వారం వరకు వరి నారు పోసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: వానాకాలం ప్రణాళికలు ఏమైనా సిద్ధం చేశారా ?

ఏవో: మండలంలో 40,500 ఎకరాల్లో పత్తి, 4,500 ఎకరాల్లో వరి, కంది సాగు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం వరి సన్నరకం (బీపీటీ) దొడ్డు రకం (1010), విత్తనాలు, ఎరువులు పీఏసీఎస్‌ల్లో అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: భూసార పరీక్షలు చేపడుతున్నారా ?

ఏవో: ఒక్కో క్లస్టర్ పరిధిలో ముగ్గురు రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేపడుతున్నాం. మండలంలో 120 నమూనాలు సేకరించాం.

ఆంధ్రజ్యోతి: ఎరువులు ఏఏ పంటకు ఎంత మోతాదులో వేయాలి

ఏవో: పత్తికి ఎకరాకు రెండు బస్తాల యూరియా, 75 కిలోల కాంప్లెక్స్ ఎరువులు, 25 కిలోల పొటాష్ వాడాలి. వరికి ఎకరాకు 40కిలోల భాస్వరం, 35 కిలోల నత్రజని, 15 కిలోల గులాబీ పురుగు, వరిలో మొగి పురుగు అగ్గి తెగులువంటి చీడపీడలు ఆశించే అవకాశం ఉంది. కిలో విత్తనంలో 3గ్రాముల కార్బోడిజం వేసి 24 గంటలు నానబెట్టాలి. తర్వాత ఒక రోజు ఎండగట్టడం చేసి తర్వాత విత్తనాన్ని ఉపయోగించాలి.

ఆంధ్రజ్యోతి: విత్తనాల విక్రయంపై రైతులకు మీ సలహా ఏంటీ ?

ఏవో: ఎవరైనా రైతుల వద్దకు నేరుగా వెళ్లి విత్తనాలు విక్రయించడం చట్ట విరుద్ధం. తప్పకుండా అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి, పంటకాలం పూర్తయ్యే వరకు విత్తనం సంచి ట్యాగ్, రశీదులను భద్రపరుచుకోవాలి. అప్రమత్తతో మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

దేవరకొండ రోడ్లకు మహర్దశ

● మునిసిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో రోడ్ల నిర్మాణానికి రూ.57 కోట్లు మంజూరు ● ఇప్పటికే రూ.10 కోట్ల పనులకు శంకుస్థాపన

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)

దేవరకొండ మునిసిపల్ పరిధిలోని రోడ్లకు మహర్దశ పట్టనుంది. ప్రభుత్వం నుంచి రహదారుల నిర్మాణానికి రూ.57 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటికే పట్టణంలోని 12, 13, 14 వార్డుల్లో రూ.2 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. రూ.7కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో ఫారెస్ట్ కార్యాలయం నుంచి 2వ వార్డు, పర్వతరావు చెరువు మీదుగా చెన్నారం వరకు రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. దేవరకొండ మునిసిపాలిటీకి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.30 కోట్లు, మునిసిపల్ నిధులు రూ.20 కోట్లు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.7 కోట్లు మంజూరైనట్లు అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే రూ.10 కోట్లతో చేపట్టిన పనులు ప్రారంభమయ్యాయి. త్వరలో అన్ని కాలనీలకు రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని అధికారులు తెలుపుతున్నారు.



దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ నుంచి ఖిల్లాబజార్ వెళ్లే రోడ్డు

గుంతలమయమైన రోడ్లతో ఇబ్బందులు

దేవరకొండలోని 20 వార్డుల్లో 2018 సంవత్సరంలో మిషన్‌భగీరథ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో భాగంగా పైప్‌లైన్ల కోసం రోడ్లను తవ్వారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, భగీరథ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కానీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో గుంతలమయమై పట్టణంలోని కాలనీవాసులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం, పనులు ప్రారంభిస్తుండడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా రూ. 7 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం ముత్యాలమ్మబజార్ నుంచి చెన్నారం వరకు పనులను చేపట్టారు. అటవీ శాఖ కార్యాలయం, 2వ వార్డు, బొడ్రాయి మీదుగా ముత్యాలమ్మబజార్ వరకు రోడ్డు పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. అన్ని కాలనీలకు రోడ్లనిర్మాణ పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కొన్నేళ్లుగా ఇబ్బందులుపడ్డాం



కొన్నేళ్లుగా దేవరకొండ పట్టణంలో రోడ్లు గుంతలమయం కావడంతో రోడ్లపై వాహనాలు నడపాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. అనేక మంది ప్రమాదాలకు గురయ్యారు. రోడ్ల నిర్మాణాలను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలి.

కుల్‌కుందాకార్ శ్రీను, ఖిల్లాబజార్, దేవరకొండ

అన్ని కాలనీల్లో పనులను ప్రారంభిస్తాం



దేవరకొండలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే 12, 13, 14 వార్డుల్లో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించాం. అన్ని కాలనీలకు రోడ్ల నిర్మాణం చేపడుతాం. త్వరలో ఎమ్మెల్యే బాలునాయక్ చేతులమీదుగా వార్డులలో రోడ్ల పనులకు శంకుస్థాపనలు చేస్తాం.

-రాజు,ఏఈ, మునిసిపాలిటీ

సమాచారం

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు

కొండమల్లేపల్లి, మే23(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకానికి మండలంలోని ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు (5 ఎకరాల లోపు) రైతు లు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓవో బాలరాజురెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. పది రకాల పండ్ల తోటల పెంపకానికి రై తులకు మూడేళ్ల వరకు ఖర్చులు చెల్లిం చనున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సరస్వతీ పుష్కరాలకు బస్సులు



మిర్యాలగూడ టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): సరస్వతీ పుష్కరాలకు మిర్యాలగూడ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుతున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో మాట్లాడుతూ కాళేశ్వరం సరస్వతీ పుష్కరస్నానాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం శని, ఆదివారాల్లో డిపో నుంచి సూపర్ లగ్జరీ సర్వీసులు నడపనున్నట్లు తెలిపారు. 30 మంది ప్రయాణికులుంటే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. పెద్దలకు రూ. 1,500, పిల్లలకు రూ. 800 చార్జీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ, పరిసర ప్రాంత భక్తులు 9298008888, 9502500357 నెంబర్లకు కాల్ చేసి టికెట్ బుక్ చేసుకోవాలని కోరారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

● పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్



సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

హాలియా, మే23(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఎన్నికైన కమిటీలు టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మువ్వా అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. హాలియాలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ సమావేశంలో కొత్త కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు హయాంలో టీడీపీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ తెలంగాణలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వస్కూల కృష్ణయ్య, ఉడుతూరి నర్సింహారెడ్డి, కొట్టే శ్రీను, మందా తిరుపతయ్య, జమీల్, సబ్బు బలరాంరెడ్డి, పసుపులేటి వెంకటేశ్వర్లు, దాసరి సైదులు, ఉన్నం సత్యనారాయణ, కంచర్ల వెంకన్న, నర్రా పాపయ్య, కర్నె రమణారెడ్డి, సక్రునాయక్, దాసరి శ్రీను, జటా వత్ హరినాయక్, తుమ్మురుకోటి వెంకన్న, కందూరి శ్రీనివాస్‌రావు, షావోద్దీన్, కత్తి లక్ష్మారెడ్డి, కత్తి సైదిరెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పగిడిమర్రి మల్లయ్య, ముజ్జు రవి పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే పాఠశాలలు మూత



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు మూత పడుతున్నాయని బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆరోపించారు. స్థానిక బీసీ భవన్‌లో మాట్లాడుతూ సర్కారు విద్యను బలోపేతం చేయాల్సిన అధికారులు కార్పొరేట్ విద్యాలయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. విచ్చలవిడిగా ప్రైవేటు విద్యాలయాలకు అనుమతివ్వడంతో పాటు పర్యవేక్షణ మరవడంతో ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు దండుకుంటున్నాయన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు గణనీయంగా మూతపడనున్న విషయం ఆందోళన కలిగిస్తుందన్నారు. పేద విద్యార్థులు ఇప్పటికే చదువుకు దూరం అవుతుండగా, వందల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మూతబడటం సిగ్గుచేటన్నారు. సర్కారు విద్యకు పూర్వవైభవం తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బడుల మూతకు కారణమైన విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహేశ్వర్, శ్రీనివాస్, మురళీ, చారి పాల్గొన్నారు.

శ్రీరామన్న కల్యాణ కానుక

వేములపల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన ఇంద్రపల్లి సైదులు రేణుక దంపతుల కుమార్తె విజిత వివాహం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్‌రెడ్డి శ్రీరామన్న కల్యాణ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వివాహం చేసుకునే ప్రతి పేదింటి యువతికి శ్రీరామన్న కల్యాణ కానుకను అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సందనబోయిన చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు, జిన్న శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, శీలం జగన్, గోవర్ధన్, తరి చిన్న సైదులు, బయ్య వీరయ్య, చీమల మహేష్, చింటూ పాల్గొన్నారు.



శ్రీరామన్న కల్యాణ కానుక అందిస్తున్న మాజీ ఎంపీటీసీ శ్రీరాంరెడ్డి

సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం



దేవరకొండలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, కొండమల్లేపల్లి, మే23(ఆంధ్రజ్యోతి):సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు వరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. నియోజకవర్గంలోని 271 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.1.07 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శుక్రవారం పంపిణీచేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునా మాధవరెడ్డి, ఏవిరెడ్డి, నెర్మటి సతీష్‌రెడ్డి, వంగాల ప్రతాప్‌రెడ్డి,సహదేవుడు, వెంకటేశ్వరరావు, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైనందించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ, కొండమల్లేపల్లిలలో మండలస్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం చేపట్టిందన్నారు. మంచి విజ్ఞానం, బోధనతోపాటు విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యా కమిటీని ఏర్పాటు చేసి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తరువాత పాఠశాలలను సందర్శిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దేవరకొండలో ఎంఈవో మాతృనాయక్, చందర్‌నాయక్, బిక్కునాయక్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కొండమల్లేపల్లిలో మండల రిసోర్స్ పర్సన్లు శశిధర్, వి.వెంకటరెడ్డి, కె.సతీష్, జి. దేవులయ్య, అంజయ్య, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమబండ్ల పూజలు



అమ్మవారి జాతరలో కుంకుమ బండి



మహిషాసురమర్ధిని అమ్మవారు

అడవిదేవులపల్లి, మే 23 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారి జాతర సందర్భంగా శుక్రవారం కుంకుమబండ్లు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కుంకుమబండ్లను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం కోసం మహిళలు కుంకుమబండ్లలోని కుంకుమను తమ మెడలో, మంగళసూత్రంలో వేసుకున్నారు. అలాగే శనివారం దుర్గమ్మ బలి, ఆదివారం ఈదమ్మ బలి, సోమవారం దీవెన బండా నిర్వహించనున్నారు. వైభవంగా జరుగుతున్న అమ్మవారి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహిస్తున్నారు.

ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి అంజయ్య సూచించారు. మండలంలోని గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)జడ్పీహెచ్ఎస్‌లో ఆధ్యాపకులకు వృత్యంతర శిక్షణలో ఆయన మాట్లాడారు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ప్రతిభ వెలికితీయడానికి కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో పాటు ఉత్తమ ఫలితాల సాధన ప్రత్యేకమైన చొరవ తీసుకొని బోధన చెప్పాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పాల్వాయి వాసుదేవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులాలకు అతీతంగా సేవలందించాలి : భార్గవ్

మిర్యాలగూడ టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): కులాలకు అతీతంగా సేవలందించాలని మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. పట్టణంలోని బీసీ భవన్‌లో జరిగిన బీసీ, యాదవ సంఘ నాయకుడు చేగొండి మురళీయాదవ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మురళీయాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలునిర్వహించడం అభినందనీయమని, అయితే కులమతాలు, రాజకీయాలకతీంగా సేవలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో తిరుమలగిరి అశోక్, సిరసనగండ్ల ఈశ్వరాచారి, సుంకు శ్రీను, మధు, సత్యం, ఖాదర్ పాల్గొన్నారు.



మురళీయాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న భార్గవ్

'ఉనికి కోసమే ఎమ్మెల్సీ కవిత ఆరాటం'

మిర్యాలగూడ టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): ఉనికిని కాపాడుకునేందుకే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరాటపడుతున్నారని కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై పాజిటివ్, నెగిటివ్ కామెంట్లతో కవిత ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆ పార్టీలో ముసలం తారస్థాయికి చేరిందన్నారు. పార్టీలోఅంతర్గత విభేదాలను కవిత తేటతెల్లం చేసిందన్నారు.

ప్రజల పార్టీ అయిన కాంగ్రెస్‌ను నిత్యం విమర్శించే కేటీఆర్ ఇప్పుడేం సమాధానం చెబురని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న విషయం కవిత రాసిన లేఖ చెప్పకనే చెప్పిందన్నారు. కేరళ లిక్కర్ స్కాంలోనూ కీలక పాత్ర పోషించిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న కవితకు రాష్ట్ర ప్రజలు మరిచిపోతున్నారని, అందుకే ఏదో ఒక సాకుతో ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఆయన వెంట సుబ్బారావు, శివ, నాగేంద్రబాబు, శ్రీను, వీరన్న తదతరులున్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : కమిషనర్



ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ తదితరులు

మిర్యాలగూడ టౌన్, మే 23(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి సంరక్షించాలని మునిసిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమం శుక్రవారం రెండోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమృత్-2 పథకంలో భాగంగా మొక్కల పెంపకం చేపట్టిందన్నారు. చెరువు కింద ఉన్న సభ్యులకు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను అప్పగిస్తున్నామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేలా కేంద్రప్రభుత్వం చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని, పట్టణాన్ని పచ్చదనంతో నింపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు వెంకటరమణ, బక్కయ్య, వెంకటేశ్వర్లు, చంద్రకళ, పార్వతి పాల్గొన్నారు.

హాలియాకు తాగునీరు

(5వ తరువాయి)

ద్వారా తాగునీటిని సరఫరా చేసేవారు. ఉదయ సముద్రం ద్వారా నల్లగొండ పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తుండటంతో ప్రస్తుతం ముప్పారం తాగునీటి పథకం మూలన పడింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరా లేకపోవడంతో మళ్లీ నిడమనూరు చెరువును రిజర్వాయర్‌గా మార్చే అంశం తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం తాగునీటి అవసరాలు పూర్తిగా తీర్చలేకపోతోంది. దీంతో ఇటీవల ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశమై నిడమనూరు చెరువును రిజర్వాయర్‌గా మార్చి తాగునీటిని సరఫరా చేసే అంశాన్ని చర్చించారు. నిడమనూరు చెరువు గొలుసుకట్టు చెరువుల్లో భాగంగా ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసి ఎగువన ఉన్న చెరువులు నిండితేనే నిడమనూరు చెరువు నిండుతుంది. చెరువు చెంతనే సాగర్ ఎడమకాల్వ ఉంటుంది. గతంలో నిడమనూరు చెరువు రిజర్వాయర్‌గా ఉన్నప్పటికీ సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూములు గానీ ఫీడర్ చానళ్లు గానీ ఏర్పాటు చేయలేదు. మేజర్లకు నీటిని విడుదల చేస్తే పొలాల నుంచి పంట కాల్వల మీదుగా చెరువులోకి నీరు వచ్చేది. దీంతో సరైన వర్షాలు లేకపోతే చెరువు ఎడారిగా మారేది. రెండేళ్లుగా సరైన వర్షాలు లేకపోవడంతో చెరువు ఎండిపోయి ఉంది. ఈ చెరువు ఆధారంగా ఎంతోమంది రైతులు, మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. వందలాది ఎకరాల్లో చెరువు విస్తరించి ఉన్నా, నీరులేకపోవడంతో చాలామంది ఆక్రమించి సేద్యం చేసుకుంటున్నారు. చెరువు నిండినప్పుడు ఆక్రమిత భూములు మునిగిపోతాయని కొందరు రాత్రి సమయాల్లో తూములు ఎత్తి చెరువు నుంచి నీటిని ఖాళీ చేస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూము ఏర్పాటు చేసే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రత్యేక తూము ఏర్పాటు చేస్తే వేసవిలో సాగర్ కాల్వలకు నీటిని నిలిపివేసే సమయంలో తూము ద్వారా చెరువును నింపే అవకాశం ఉంటుంది. దీంతో చెరువు నిత్యం నీటితో నిండుకుండలా ఉండి సాగు, తాగునీటి అవసరాలు తీర్చే అవకాశం ఉంటుంది. ఈ మేరకు కలెక్టర్, రెవెన్యూ, ఐబీ అధికారులు త్వరలో చెరువును సందర్శించి ప్రత్యేక తూము ఏర్పాటును పరిశీలించనున్నారు. చెరువును రిజర్వాయర్‌గా చేసే ప్రతిపాదన కార్యరూపం దాల్చితే ప్రయోజనం కలుగుతుంది.

సాగర్ నీటితో చెరువు నింపే ప్రయత్నం

నిడమనూరులోని నల్లచౌట చెరువును సాగర్ ఎడమకాల్వ నీటితో నింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం సాగర్ నీటితో చెరువు నింపేందుకు ప్రత్యేక తూములు లేవు. ఈ మేరకు చెరువును సాగర్ నీటితో నింపేందుకు ప్రత్యేక తూము (ఓటీ) ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించడం జరుగుతుంది. త్వరలో ఉన్నతాధికారులు చెరువును పరిశీలించనున్నారు.

-శివరాత్రి శ్రీనివాస్, ఐబీ డీఈ

తరగతి గదిని ఇతరులకు కేటాయించొద్దు



ఎంఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

వేములపల్లి, మే 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ప్రాంగణంలోని ఉర్దూ పాఠశాల తరగతి గదిని భవిత కేంద్రానికి కేటాయించొద్దని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌కు, తహసీల్దార్ హేమలతకు శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ముస్లిం నాయకులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మండల కేంద్రంలో 1 నుంచి 5 తరగతుల వరకు ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాల కొనసాగుతోందన్నారు. ఈ పాఠశాలకు 1 నుంచి 5 తరగతులకు కలిసి కేవలం రెండే తరగతి గదులు ఉన్నాయని, అందులో ఒక దాన్ని సమీపంలోని భవి త కేంద్రానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో షేక్‌జావిద్, ఎండి.మునీర్, లతీఫ్, షర్ఫొద్దిన్, నవీద్, నుస్రత్, పుట్టల సందీప్, అక్బర్, అంజద్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

మిర్యాలగూడ: శ్రీనివాస	: సింగిల్
వెంకటేశ్వర	: ఏస్
రాఘవ	: హిట్ 3
విట్రోస్	: ఏస్, వర్షం
దేవరకొండ : మనోజ్	: ---
మైత్రి వెంకటేశ్వర	: శుభం